నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
బుధవారం | 21 ఆగస్టు 2024 | www.navatelangana.com

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-అమీన్‌పూర్

అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో.. మండల పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సి పల్ పరిధిలో వివిధ కాలనీలకు చెందిన 57 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన రూ.57 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నార న్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తహసిల్దార్ రాధా, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా సంగారెడ్డి మండలం పసల్‌వాడి గ్రామంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పర్యటించారు. గ్రామంలో ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తుల వివ రాలు అడిగితెలుసుకున్నారు. ఎంక్వైరీ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ పరిశీలించి అర్హత గల దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతం చేయాలని,గతంలో ఏవైనా డాక్యుమెంట్లు అప్లోడ్ చేయనట్లయితే ఇప్పుడు అప్లోడ్ చేసేందుకు అవకాశం ఉన్నందున అల ాంటి వాటిని గుర్తించి అప్లోడ్ చేయించాలన్నారు. ఈ పర్యటనలో తహసీల్దార్ దేవదాస్ ,సంబంధిత రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ



నవతెలంగాణ-హత్నూర

తాళం వేసి ఉన్న ఇంటి తాళం పగులగొట్టి భారీగా బంగారం, వెండి, నగదును గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారు. ఈ ఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని తార్కంపేట్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన వంజరి ఆంజనేయులు సోమవారం రాఖి పండుగకు రాఖీ కడదామని తన అత్తగారింటికి బయలుదేరారు. మంగళవారం తిరిగి ఉదయం తన ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగలగొట్టినట్లుగా కనిపి ంచింది. పోలీసులకు సమాచారం అందజేసి ఇంట్లోకి వెళ్లి చూడగా ఇల్లంతా చిందరవందరగా వస్తువులు పడి ఉన్నాయి. ఇంట్లో ఉన్న విలువైన 15 తులాల బంగారం 20 తులాల వెండి, 20వేల నగదు రూపాయలను దొంగతనానికి గురి అయినట్లు ఇంటి యజమాని తెలిపారు. ఘటన స్థలానికి కులౌస్ టీం సిబ్బందితో పాటు,జిన్నారం సీఐ సుధీర్ కుమార్, ఎస్సై సుభాష్ చేరుకొని ఆధారాలను పరిశీలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైల్వే పనులపై రైల్వే బోర్డు సభ్యుడి అసంతృప్తి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత్ పథకంలో భాగంగా ఇరవై ఐదు కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను సౌత్ సెంట్రల్ రైల్వే జడ్ఆర్‌యు సీసీ మెంబర్ కాశీనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్ మాధవ కృష్ణను అభివృద్ధి పనులు జరుగుతున్న తీరుపై ఆరా తీసారు. అభివృద్ధి పనులు నత్తనడకన కొనసాగడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసారు. వెయిటింగ్ హాల్, టాయిలెట్స్, ప్లాట్ఫారం, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్ట్, ఎస్కలేటర్, పార్కింగ్, తదితర పనులు నత్త నడకన సాగడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసారు. ప్రభుత్వం సదుద్దేశంతో అభివృద్ధి పనులను మంజూరు చేయిం చినా, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ప్రయాణీకులకు అసౌకర్యం కలుగుతోం దన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా చూస్తానని ఆయన్ను కలిసిన ప్రయాణీకులకు హామీ ఇచ్చారు.

నూతన లేబర్ ఆఫీసర్‌గా గిరిధర్..



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గానికి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా గిరిధర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన్ను గిరిజన సోదరులు శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరి రాజు మాట్లాడుతూ.. గతంలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెనువెంటనే అయ్యేటట్లు చూస్తామని వారు తెలిపారు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిలు నర్సింలు సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైమరీ స్కూల్ అభివృద్ధికి దాతల సాయం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నాగలిగిద్ద మండలం ముక్తాపూర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు రూ.6000 రూపాయల విలువ గల నోట్‌బుక్స్, పెన్నులు మరియు పెన్సిల్స్‌ను అదే స్కూల్‌లో పనిచేస్తున్న రమేష్ టీచర్, క్వాంటెల్ కంపెనీ ఫైనాన్స్ మేనేజర్ రాజ్ కుమార్ స్పందించి సాయం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాబుశెట్టి, ఉపాధ్యాయులు లింగమేశ్వర్, సంగమేశ్వర్ విద్యార్థులు, తల్లిదండ్రులు చాలా సంతోషించారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యాధులు సోకకుండా శుభ్రత పాటించాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎంలు సూచించారు. మంగళవారం రేజింతల్ గ్రామంలో వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించారు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ షోకే ప్రమాదం ఉన్నదన్నారు. పంచాయతీ సెక్రెటరీ అరుణ జ్యోతి, ఏఎన్ఎం పుణ్యవతి, గ్రామ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అంగన్వాడీ ఆశా వర్కర్లు, గ్రామస్తులు ఉన్నారు.

అండర్ 16 క్రికెట్‌లో సత్తాచాటిన సంపత్



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం గ్రామానికి చెందిన ఎన్.సంపత్‌కుమార్ అండర్ 16 క్రికెట్లో సత్తా చాటాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘట్కేసర్‌లో జరిగిన ఈ క్రికెట్ పోటీల్లో మెదక్ జిల్లా జట్టు తరపున ప్రతినిత్యం వహించిన ఈ యువకిశోరం సంపత్ కుమార్ విధ్వంసకర ఇన్నింగ్స్ ప్రదర్శనను కనబరిచాడు. కేవలం 91 బంతుల్లో 22 ఫోర్లు రెండు సిక్సర్లతో చెలరేగిపోయి.. 158 పరుగుల స్కోర్ సాధించాడు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఇంటర్మీడియట్ చదువుతున్న ఎస్ సంపత్ కుమార్‌ను గ్రామస్తులు కుటుంబ సభ్యులు, కళాశాల బృందం బాబు, తంపాన్, సూర్యచారిలు అభినందించారు.



నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ- గజ్వేల్

కలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై సభ్య సమాజం తలదించుకునేలా లైంగిక దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, బండ్ల స్వామిలు డిమాండ్ చేశారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిష్పక్షపాతంగా న్యాయ విచారణ చేసి నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అత్యాచారం జరిగిన తర్వాత జరిగిన సంఘటనలను పరిశీలిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరికి వారు తప్పించుకునే ప్రయత్నం చేసి రాజకీయ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తున్నారనే అనుమానాలు దేశ ప్రజలకు కలుగుతుందన్నారు. ఇప్పటికైనా మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రభుత్వాలు పటిష్టమైన, కఠినమైన చట్టాలు చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చట్టాలు చేసి అమలు చేయాలని నిందితులపై ప్రభుత్వం చేపట్టే చర్యలు మహిళలకు, వైద్య కాలేజి విద్యార్థులకు, దేశ ప్రజలకు ధైర్యం నింపే విధంగా ఉండాలన్నారు..పశ్చిమ బెంగాల్ లోని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కేసు విచారణ విషయంలో నిందితులకు వెంటనే శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సిద్ధిపేటలో సిగపట్లు

- హరీశ్‌రావు టార్గెట్‌గా రాజకీయం
- మైనంపల్లి వర్సెస్ హరీశ్‌రావు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీ కార్యక్రమాలు
- హరీశ్‌రావు రాజీనామ చేస్తే నేను పోటీ చేస్తనన్న మైనంపల్లి
- ఓడిపోతే రాజకీయాల్లో ఉండనంటూ ప్రమాణం
- కాంగ్రెస్‌ను ఏకిపారేస్తున్న హరీశ్‌రావు





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర రాజకీయాల్లో హరీశ్‌రావు టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. రుణమాఫీ విషయంలో హరీశ్‌రావు, వర్సెస్ రేవంత్‌రెడ్డి మధ్య రాజీనామాల సవాళ్ల ప్రతి సవాళ్లు విన్నాం. తాజాగా మైనంపల్లి హన్మంతరావు రంగంలోకి వచ్చారు. 'రుణమాఫీ చేశాం' హరీశ్‌రావు రాజీనామా చేయి... నేను పోటీ చేస్తానంటూ సవాల్ విసిరారు. ఫ్లెక్సీల గొడవ నడుస్తనే ఉంది. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి పోటో పెట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంది. మరో పక్క రాజీనామా చేయాలని కూడా మరో ఫ్లెక్సీలు వేసి హరీశ్‌రావును టార్గెట్ చేశారు. కార్యకర్తలకు అండగా ఉండానంటూ హన్మంతరావు సిద్దిపేటకు వచ్చి ర్యాలీ నిర్వహించగా బీఆర్ఎస్ శ్రేణులు సైతం కౌంటర్‌లో మరో ర్యాలీ చేశారు. రాష్ట్రంలో హరీశ్‌రావే...జిల్లాలోనూ హరీశ్‌రావే కాంగ్రెస్‌కు టార్గెట్ అవ్వడంతో రాజకీయాలు వేడెక్కాయి.

రుణమాఫీ పేరిట పోటీ పోటి ర్యాలీలు

సిద్దిపేట కేంద్రంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్ల పర్వం నడుస్తోంది. పోటా పోటీగా ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేస్తూ అడావుడి చేస్తున్నారు. ఇటీవల ఫ్లెక్సీ చించివేత గొడవ సద్దుమనగకముందే మంగళవారం ఇరు పార్టీలు పోటా పోటీగా ర్యాలీలు నిర్వహించి మరింత హీట్ పెంచాయి. రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా విజయోత్సవం పేరిట కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించగా ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతారావు హాజరయ్యారు. సిద్దిపేట జిల్లాలోని సీనియర్ నాయకులంతా పాల్గొన్నారు. భారీ ర్యాలీ నిర్వహించడంతో మరో పక్క బీఆర్ఎస్ కూడా ర్యాలీ నిర్వహించింది. రుణమాఫీ కాని రైతుల తరపున కార్యాచరణ రూపొందించే పేరుతో సమావేశమైన బీఆర్ఎస్ నాయకులు పట్టణంగా భారీ ర్యాలీ నిర్వహించారు. రుణమాఫీ చేసినమంటూ కాంగ్రెస్, సగం మందికి కూడా చేయలేదంటూ బీఆర్ఎస్ పరస్పరం విమర్శలు చేసుకోవడంతో సిద్దిపేట జిల్లా రాజకీయాల్లో హట్ టాపిగ్‌గా మారింది.

రాజీనామాల సవాళ్లు

రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీశ్‌రావు మాట మీద నిలబడి రాజీనామా చేయాలంటూ ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. వంద శాతం రైతులకు రుణమాఫీ చేయలేదని, సగం మంది రైతుల్ని మోసం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డినే రాజీనామా చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఇంతటితో ఆగకుండా తాజాగా మైనంపల్లి హనుమంతారావు సిద్దిపేట ర్యాలీకి వచ్చిన సందర్భంగా మరో సారి హరీశ్‌రావుపై గాట్టైన విమర్శలు చేశారు. వందల కోట్ల అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు చెబుతూనే రుణమాఫీ చేసినందున హరీశ్‌రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు రాజీనామా చేస్తే తాను సిద్దిపేట నుంచి పోటీ చేస్తానని, ఒక వేళ ఓటమి పాలైతే శాశ్వతంగా రాజకీయాలకు దూరమవుతానని హన్మంతరావు సవాల్ విసిరారు. మైనంపల్లి పీడ విరగడ కావాలంటే హరీశ్‌రావు రాజీనామా చేయాలని సూచించారు. రాజీనామా పేరిట సిద్దిపేట సీట్ కన్ఫం చేసుకున్న హన్మంతరావు పరోక్షంగా సిద్దిపేట కాంగ్రెస్ యువ నాయకులకు చెక్ పెట్టే ఎత్తుగడను అనుసరించారనే చర్చ ఆ పార్టీలోనే వినిపిస్తుంది.

రాష్ట్రంలో...జిల్లాలో హరీశ్‌రావే టార్గెట్

బీఆర్ఎస్‌లో కీలకమైన నాయకుడుగా ఉన్న హరీశ్‌రావును సీఎం రేవంత్‌రెడ్డి టార్గెట్ చేసి విమర్శలు, సవాళ్లు చేస్తుండగా అదే సమయంలో సిద్దిపేట జిల్లా నాయకులు సైతం హరీశ్‌రావునే టార్గెట్ చేశారు. రాజీనామా పేరిట సీఎం, హన్మంతరావు, ఇతర నాయకులు హరీశ్‌రావు వెంట బడేట్లు ఫ్లెక్సీలు వేయడం, క్యాంపు కార్యాలయంలో పెట్టిన కేసీఆర్ ఫ్లెక్సీ చింపేయడం చూశాం. బీఆర్ఎస్‌లో మాజీ సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉండగా హరీశ్‌రావునే ఎందుకు కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా నాయకులు టార్గెట్ చేస్తున్నారనేది బీఆర్ఎస్‌లో కూడా చర్చనీయాంశంగా మారింది. సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగానే కేసీఆర్, కేటీఆర్‌ను పట్టించుకోవట్లేదంటున్నారు. వాళ్లను టార్గెట్ చేస్తే మైలేజీ వస్తుందనే అంచనాతో పాటు హరీశ్‌రావును టార్గెట్ చేయడం ద్వారా బీఆర్ఎస్‌లో చీలిక తేవాలనే ఎత్తుగడగా చర్చిస్తున్నారు. మొత్తం మీద హరీశ్‌రావు కాంగ్రెస్‌కు టార్గెట్ అయ్యారా..? లేక రాష్ట్ర రాజకీయాల్లోనే హట్ టాఫిక్‌గా మారి మైలేజీ మరింత పెంచుకున్నారా..? రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యమ్నాయ లీడర్‌గా పోకస్ అవుతున్నారా..? అనేది చూడాలి.

మాది సమస్యల పరిష్కార ప్రభుత్వం

- అందరికీ రుణమాఫీ చేస్తాం
- నియోజకవర్గానికి ఒక నర్సింగ్ కళాశాల మంజూరు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ





నవతెలంగాణ-జహీరాబాద్

తమ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార ప్రభుత్వమని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం స్థానిక ఎస్ కన్వెన్షన్‌లో సెట్విన్ చైర్మన్ ఎస్ గిరిధర్ రెడ్డి సన్మాన అభినందన సభకు ముఖ్య అతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఆయా రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నదన్నారు. జాతీయ రహదారుల పైన ప్రవాదాలు నివారిం చేందుకు 35 కిలోమీటర్లకు ఒక ట్రామ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నావ న్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా పటిష్ట చర్యలు చేనపట్టామన్నారు. ప్రతి జిల్లాకు ఒక మొబైల్ క్యాన్సర్ టెస్టింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. త్వరలోనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఇద్దరు చైర్మెన్లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ఏర్పడుతున్న నిమ్జ్‌తో జిల్లా రూపురేఖలే మారిపోనున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. కొన్ని సాంకేతిక ఇబ్బందుల కారణంగా కొంతమందికి జరగలేదని.. వారందరికీ కూడా త్వరలోనే రుణమాఫీ చేస్తామని ఇందుకు సంబంధించి ప్రత్యేక సెల్ న ఏర్పాటు చేసినట్ట చెప్పారు. జహీరాబాద్ మున్సిపల్‌లో ఎన్నికలు జరగక.. అభివృద్ధి కుంటుపడింది త్వరలోనే ఎన్నికలు జరిపిస్తామన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి త్వరలోనే బిల్లులు చెల్లించి పనులను వేగవతం చేస్తామన్నారు. జిల్లా కేంద్రంలో 200 కోట్లతో 500 పడకల మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలలో ఉన్న సమస్యలు తమ దృష్టికి వచ్చాయి. ఆ సమస్యలన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డికి పూలమాల శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ సురేష్ శెట్టి మాట్లాడుతూ.. వెనకబడిన జహీరాబాద్ నియోజకవర్గానికి మెడికల్ కళాశాలను మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి జహీరాబాద్ వరకు సెట్విన్ బస్సులను నడిపేందుకు కృషి చేయాలన్నారు. మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం ఆరు నెలల్లో రైతులకు ఇచ్చినటువంటి హామీలన్నింటిని నెరవేరుస్తూ వస్తున్నదన్నారు. పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డిలు మాట్లాడుతూ.. తాము స్థాయికి ఎదగడానికి కార్యకర్తలు అందరూ ఎంతో కృషి చేశారని.. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ టీఎస్ ఐడీసీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ నాయకులు నర్సింహారెడ్డి, రామలింగారెడ్డి, అశోక్ అప్పారావు, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హనుమంతరావు పాటిల్, నాగిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, శేఖర్, జాంగిర్, రాములు నేత మోతి రామ్, మల్లికార్జున్, రాముడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాలల్లో మందుల కొరత లేదు

రాష్ట్రంలో వైద్యశాలల్లో మందుల కొరత లేదని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ..సీజనల్ వ్యాధులు ప్రబలు తుండ డంతో.. ముందస్తు ప్రణాళికతో వైద్యశాలలన్నిటికీ సరి పడా మందులను సరిపడా చేశామన్నారు. ప్రభుత్వ వైద్య శాలల్లో ఆధునిక పరికరాల కొనుగోలుకు ప్రయత్నాలు చేస్తూ అవసరం ఉన్న ప్రతి చోట పరికరాలను తక్షణమే ఏర్పాటు చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ శ్రీనివాస్‌రెడ్డి, డీఎంఅండ్‌హెచ్ఓ గాయత్రీ దేవి వైద్యశాల సూపరింటెం డెంట్ డాక్టర్ శ్రీధర్ ఆర్ఎంఓ డాక్టర్లు ప్రతిభా పాటిల్ సిబ్బ ంది పాల్గొన్నారు. డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హెల్త్ ప్రిన్సి పల్ సెక్రెటరీని జహీరాబాద్‌లో మెరుగైన సేవలు కల్పిం చా లని ఆదేశించారు. మంత్రి పర్యటనలో ఆవంచన ఏ సంఘటన జరగకుండా డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి,సీఐ శివలింగం, ఎస్సై, సిబ్బంది కట్టుదిట్టమైన భక్షతా బందోబస్తు ఏర్పాటు చేశారు.

రైతును రాజును చేయడం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- నీలం మధు ముదిరాజ్
- హైడ్రా ఏర్పాటు, పటాన్‌చెరు వరకు మెట్రో నిర్మాణానికి నిధులు విడుదల చేయడం పట్ల సీఎం కలిసి ధన్యవాదాలు తెలిపిన మధు



నవతెలంగాణ-పటాన్‌చెరు

రైతును రాజును చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణలో రైతాంగానికి రూ.2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు ప్రకృతి పరిరక్షణకు, విపత్తుల నివారణకు హైడ్రా ఏర్పాటు, పటాన్‌చెరు వరకు మెట్రో రైల్ నిర్మాణానికి నిధులు కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు. పూల బోకేతో ఘనంగా సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న రైతు రుణమాఫీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రైతు రుణమాఫీతో ఒక ఘట్టం పూర్తయిందని రానున్న రోజుల్లో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతామని స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకృతి పరిరక్షణ, విపత్తులను ఎదుర్కోవడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన 'హైడ్రా' పర్యావరణ పరిరక్షణకు దోహదపడు తుందన్నారు. మహానగరంలో కబ్జాలకు గురైన చెరువులు వరద కాలువలు పునరుద్ధరణతో మహానగరంలో మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. హైడ్రాతో చెరువులను పునరుద్ధరిస్తే చెరువుల్లో మత్స్య సంపద పెరుగుతుందని వివరించారు. అదేవిధంగా పటాన్‌చెరు వరకు నిర్మించదలచిన మెట్రో నిర్మాణానికి బడ్జెట్ లో నిధులు కేటాయించడం పట్ల నీలం మధు ఆనందం వ్యక్తం చేశారు. పటాన్ చెరు వరకు మెట్రో పొడిగింపుతో ఈ ప్రాంతంలో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులతో పాటు ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుందన్నారు. పటాన్‌చెరు మెట్రో కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజలంతా రుణపడి ఉంటారని తెలిపారు.

కేటీఆర్, హరీశ్‌రావులకు రాఖీ కట్టిన కార్పొరేటర్ సింధు





నవతెలంగాణ-రామచంద్రాపురం

మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులకు భారతినగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శరెడ్డి రాఖీ పర్వదినం సందర్భంగా రాఖీలను కట్టారు. హైదరా బాదులోని కేటీఆర్, హరీశ్‌రావుల నివాసానికి ఆమె వెళ్లి.. రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం రాఖీలను కట్టి మిఠాయిలను అందించారు. ప్రతీయేడు కేటీఆర్, హరీశ్‌రావులకు రాఖీ కట్టడం ఆనవాయితీగా వస్తున్నదని ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు తెలిపారు.

రాఖీ కట్టేందుకు వస్తుండగా.. ఘోర రోడ్డు ప్రమాదం

- డివైడర్ స్తంభాన్ని ఢీకొన్న కారు.. వ్యక్తి మృతి
- కేసు నమోదు



నవతెలంగాణ-జోగిపేట

రాఖీ కట్టడానికి హైదరాబాద్ నుంచి జోగిపేటకు ఓ దంపతులు కారులో వస్తుండగా.. డివైడర్ స్తంభాన్ని ఢీకొట్టి కారు బోల్తా పడింది. ఈ ఘోర ప్రమాదంలో భర్త మృతి చెందగా.. భార్యకు, వారి కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన సోమవారం రాత్రి బస్టాండ్ వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాదులోని నాగోల్ ప్రాంతానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ అభిలాష్ (30) భార్య సింధు, కొడుకుతో కలిసి జోగిపేటలోని అత్తగారింటికి కారులో రాఖీ వస్తున్నారు. ఈ నేపథ్యంలో బస్టాండ్ వద్ద డివైడర్ స్తంభాన్ని కారు బలంగా ఢీకొట్టి.. బోల్తా కొట్టింది. కారులో ఉన్న అభిలాష్ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని కామినేని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యమంలో పరిస్థితి విషమించి గుండెపోటుకు గురై మృతి చెందాడు. అతడి భార్య, కొడుకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కారు బెలూన్స్ ఓపెన్ అవడంతో కారులో ఉన్న అభిలాష్, ఆయన భార్య సింధు, కుమారుడు క్షేమంగా బయటకు రావడంతో ప్రమాదం తప్పిందని అందరూ భావించారు. నిమిషాల వ్యవధిలో క్షేమంగా అత్తగారింటికి చేరుకునే క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకోవడం కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ మేరకు జోగిపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి పొన్నం, కలెక్టర్ మన్ చౌదరి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం కలెక్టర్ ఎం మన్ చౌదరితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఉన్నత పాఠశాలలకు సైన్స్ , రోబోటెక్ కంప్యూటర్ ల్యాబ్, మినీ స్టేడియంలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు. హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేలా ప్రణాళిక చేయాలన్నారు. ఇప్పటికే రైతు బజార్ పూర్తి అయినందున ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నూతనంగా నిర్మించిన హుస్నాబాద్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించారు. అందులో ఉన్న షాపులు ఎన్ని కిరాయకు వెళ్ళాయి. ఇంకా ఎన్ని ఖాళీగా ఉన్నాయి, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హుస్నాబాద్ చౌరస్తాలో కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరితో కలిసి చాయ్ తాగుతూ ప్రజలతో ముచ్చటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఎంత వరకు వర్తిస్తున్నాయి, ఎవరికైనా సమస్య ఉంటే అధికారులను కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న , కౌన్సిలర్లు, ఆర్డీవో శ్రీరామమూర్తి,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ బొలిషెట్టి శివయ్య ,లింగమూర్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన



నవతెలంగాణ-అమీన్‌పూర్

హోటళ్లు, వ్యాపార సముదాయాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులు సూచించారు. ఈ మేరకు మంగళవారం అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని రాఘ వేంద్ర హోటల్ ఎదుట అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది దిలీప్ కుమార్, రుక్మిద్దీన్ హోటల్ నిర్వాహకులు పలు సూచనలు చేశారు. ప్రమాదాలు సంభవించేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాల్సిన విషయాలపై అవగా హన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే 101కు డయల్ చేయాలన్నారు. అదేవిధంగా షార్ట్ సర్క్యుట్ మంటలను ఎలా ఆర్పాలని అనే దానిపై అమీన్పూర్ మున్సిపాలిటీలో ప్రజలకు అవగాహన కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు.కార్యక్రమంలో హోటల్ నిర్వా హకులు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవవధువు వివాహానికి చేయూతనిచ్చిన కౌన్సిలర్

- లక్ష్మీ పౌండేషన్ ఆధ్వర్యంలో వధువుకు చేయుత



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

నవ వధువుకు తన వంతు సహాయంగా వివాహానికి లక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేశామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మూడో వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. మంగళవారం ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన పూదరి చంద్రం కుమార్తె వివాహానికి బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూదరి రామచంద్రం కుమార్తె వివాహానికి బియ్యం అందజేశా మన్నారు. మానవసేవే మాధవ సేవ అని లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు సహాయ సహకారాలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా నవవధువు వివాహ ానికి తమ వంతుగా ఒక క్వింటాల్ బియ్యం అందజేయడం జరిగిందన్నారు. లక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు చేయడానికి సిద్ధంగా ఉన్నావ న్నారు. సంపాదించిన దాంట్లో కొంత సేవ చేస్తే తృప్తి కలుగుతుందని, తల్లి జ్ఞాపకార్థం లక్ష్మీ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో నిరుపేదలకు చేయూతన అందించామని గుర్తుకు చేశారు. మా ఫౌండేషన్ సహాయ సహకారాలు నిరుపేదలకు నిరంతరం అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి రాఖీ కట్టిన కార్పొరేటర్ పుష్ప

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దంపతులకు సైతం కార్పొరేటర్ పుష్ప నాగేష్ కలిసి రాఖీ కట్టారు. రామచంద్రాపురం పట్టణంలోని రాజయోగ ఓం శాంతి సభ్యులు కార్పొరేటర్ పుష్ప నగేష్ నివాసానికి వెళ్లి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి కార్పొరేటర్ దంపతులకు రాఖీలను కట్టారు.



చిత్తశుద్ధితో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నాం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

చిత్తశుద్ధితో రెండు లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతున్నదన్నారు. రుణమాఫీ గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. కొంతమంది రైతులకు టెక్నికల్ సమస్య ఉండడంతో.. రుణమాఫీ కాలేదని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాస్‌బుక్ ఐడి కార్డులు జతపరిచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 22,37,848 మందికి రుణమాఫీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్, కాంగ్రెస్ నాయకులు రమేష్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.



ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్‌ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ దూర విద్యా విధానంలో ఎస్ఎస్సీ, ఇంటర్ అడ్మిషన్స్ (2024-25) ప్రారంభమయ్యాయని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాను సింగ్ తెలిపారు. 14 ఏండ్లు నిండి బడి మధ్యలో మానివేసిన వారికి, చదువుకు దూరమైన వారికి పదో తరగతి చదువుకునే వారికి ఇది సువర్ణ అవకాశమన్నారు. కళాశాల చదువు మానేసిన వారికి, ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన వారికి ఇంటర్ చదువుకునే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ సూర్య , ఉపాధ్యాయులు రవి ప్రకాష్, భాస్కర్, ఎండి. సలావుద్దీన్ , కాజా నిజాముద్దీన్, నిర్మల, సాజిదా బేగం, తస్కిన్ ఫాతిమా, శ్రీశైలం, మధుసూదన్, సిఆర్పి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా మాజీ జడ్పీటీసీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు బొల్లారంలోని డిజైర్ సొసైటిలో బాల్‌రెడ్డి అభిమానులు సాయిరెడ్డి, సింహాచలం, జనార్ధన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనాథ బాలబాలికలు మధ్య కేక్ కట్ చేశారు.పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దివాకర్ బాబు, తిరుపతయ్య, బాబ్జీ, వెంకట్‌రెడ్డి, తరుణ్, నగేష్, ఆనంద్,దిల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



నవతెలంగాణ-పుల్కల్

మండల పరిధిలోని పెద్దారెడ్డిపేట గ్రామ నడిబొడ్డులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కూలడానికి సిద్ధంగా ఉన్నది. ఈ విషయాన్ని పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా.. ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో.. ఆ వైపు నుంచి వెళ్లడానికి ప్రజలు జంకుతున్నారు. పుల్కల్ ఏఈ దృష్టికి ఈ విషయాన్ని అనేకమార్లు తీసుకెళ్లగా.. చేస్తామని చెబుతున్నారే తప్ప పనులు మాత్రం జరగడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని బీసీ కాలనీలో శ్రావణమాసం సందర్భంగా స్థానిక యువకులు మంగళవారం నిర్వహించిన బోనాల జాతర ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామదేవతల చల్లని చూపులతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు నాయ కులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మన్, రాముల, వెంకటేష్, ధన్రాజ్, దిగంబర్, వర్మ, కాలనీ యువకులు రమేష్, శివ, రాజ్ శేఖర్, శ్రీను, సందీప్, సాయి, శ్రీకాంత్, నవీన్, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-పుల్కల్

గ్రామాలభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని సింగూరు మాజీ ఎంపీటీసీ మంజుల వీరారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. రాష్ట్ర అభివృద్ధిని కుంటుపడేసిందన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చడంతో పాటు రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని అమలు చేసిందన్నారు. దీన్ని జీర్ణించుకోలేని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కుమ్మక్కై, తమ కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు వచ్చినా.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజా సంక్షేమానికే కృషి చేస్తుందన్నారు.

జోగుపేటలో ర్యాలీ

నవతెలంగాణ-జోగిపేట

బంగ్లాదేశ్ లో హిందువులపై హింసకు నిరసనగా మంగళవారం జోగిపేట పట్టణంలో బంద్ నిర్వహించారు. హిందూ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక క్లాక్ టవర్ నుంచి ప్రధాన వీధుల గుండా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ధర్మ ప్రసార సహప్రముఖ్ సుభాష్ చందర్ మాట్లాడుతూ.. 'సేవ్ హిందూస్ ఇన్ బంగ్లాదేశ్' అంటూ నినాదాలు చేశారు. బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువులను రక్షించాలని, హిందువులంతా పార్టీలకు అతీతంగా సంఘటితం కావాలని కోరారు. దేశాన్ని, ధర్మాన్ని కాపాడుకునే బాధ్యత తీసుకోవాలన్నారు. హిందువులపై దాడులను ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాలు, బిజెపి నాయకులు ఆర్. ప్రభాకర్ గౌడ్, కరుణేశ్వర్, జగన్నాథం, ప్రభాత్, గోపాల్ రావు, జూకట లక్ష్మణ్ ,చిరంజీవి, గాజుల నవీన్, వెంకటేశం, గాజుల అనిల్, దుర్గేష్, సుమన్, సుజిత్, శివచందర్, శివ శంకర్, సత్యం, రాజు, ఆంజనేయులు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడదు

నవతెలంగాణ-కోహిర్

రైతులు అధర్య పడొద్దని.. రెండు లక్షలు లోపు రుణమాఫీ కాని వారు వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సంబంధిత అధికా రులు సూచించారు. రెండు లక్షలపైన అమౌంటు ఉంటే చెల్లించా లన్నారు. కార్య క్రమంలో వ్యవసా య అధి కారి నవీన్‌కుమార్, ఏఈ వోలు శ్రీని వాస్ సంధ్య, మౌనిక, స్వాతి, వేదవతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- వచ్చే ఐదు రోజులు వర్షాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- నూతన ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లు-2024 పై వర్క్ షాప్ ఏర్పాటుచేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి

వచ్చే ఐదు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లు-2024 పై వర్క్ షాప్ ఏర్పాటు, ధరణి, ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశాలపై ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత కొన్ని రోజుల నుంచి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండగా, రానున్న ఐదు రోజులు మరింత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనలు చేసిన నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని.. భారీ వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్థవంతంగా ఎదుర్కొనేలా క్షేత్రస్థాయి సిబ్బందిని సమాయత్తం చేయాలని మంత్రి, సీఎస్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. సోమవారం కురిసిన వర్షానికి జిల్లా లో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు రహదారులపై నుండి ప్రవహించే సమయాల్లో చెరువులు ,కుంటలు ఇతర సమస్యాత్మక ప్రాంతాల ను గుర్తించి సహాయకచర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల ఎక్కడైనా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు నీట మునగడం, విద్యుత్ తీగలు తెగిపోవడం, కరెంటు స్తంభాలు కూలితే వాటి పునరుద్ధరణ పనులను తక్షణమే జరిపించాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా సాధారణ స్థాయిలోనే ఉందన్నారు. అయినప్పటికీ వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా రానున్న ఐదు రోజులలో భారీ వర్షాలు కురిస్తే, వర్ష ప్రభావిత ప్రాంతాల నుండి ఏదైనా సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సిబ్బందిని సమాయత్తపర్చాలని అధికారులకు హితవు పలికారు. కాగా ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లు-2024 పై ప్రజల నుంచి సీసీఎల్ఏ వెబ్సైట్ (www.ccla.telangana.gov.in) ద్వారా సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతోందన్నారు. దీనిపై జిల్లా స్థాయిలోనూ మేధావులు, రెవెన్యూ చట్టం పట్ల అవగాహన కలిగి ఉన్న వారితో వర్క్ షాప్ నిర్వహించి, వారి నుండి సేకరించిన అభిప్రాయాలను క్రోడీకరించి సీసీఎల్ఏ ప్రిన్సిపల్ సెక్రెటరీకి పంపించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను అధికారులను ఆదేశించారు. ధరణి, ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చొరవ చూపాలని, వారం పది రోజుల్లోపు అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ట్రెయినీ కలెక్టర్ మనోజ్, డీఆర్ఓ పద్మజ రాణి జెడ్పీసీఈఓ జానకిరామ్, డీపీఓ సాయిబాబా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





గిర్మాపూర్‌లో త్రిబుల్ ఆర్ భూములను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని పెద్దాపూర్ గిర్మాపూర్‌లోని త్రిబుల్ ఆర్ భూములను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో, నేషనల్ హైవే పీడీతో కలిసి మంగళవారం పరిశీలించారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌కు ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. ఇరిగేషన్ భూముల నుంచి రోడ్డు ఎలా వేస్తున్నారని అడిగి తెల్సుకున్నారు. అభ్యంతరాలు తెలపాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్, సదాశివపేట తహసీల్దార్‌లు, రైతు సంఘాల నాయకులు గొల్లపల్లి జయరాజు, పృథ్వీ రాజు రాఘవేంద్ర రెడ్డి, గ్రామాల మాజీ సర్పంచ్ లు రైతులు పాల్గొన్నారు. రైతులు తమ రెండు పంటలు పండే ఇరిగేషన్ భూములను తీసుకోవద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు. డీపీఆర్ లేకుండా ఏ విధంగా నివేదికలు ఇస్తారని ప్రశ్నించారు.

తుర్కపల్లి పీహెచ్‌సీలో అడిషనల్ కలెక్టర్ అకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని తుర్కపల్లి పీహెచ్‌సీలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. రిజిస్టర్ మెయింటెనెన్స్, స్టాకు ట్యాలీ కావాలని సూచించారు. అటెండెన్స్‌రిజిస్టర్స్ పరిశీలించారు. అక్కడే ఉన్న గర్భిణీ స్త్రీలతో మాట్లాడి.. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెల్సుకున్నారు. అంగన్వాడీలో ఇచ్చే గుడ్లు, పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలన్నారు. అదేవిధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాస్పిటల్స్ సిబ్బందికి సూచనలు చేశారు. ఉద్యోగస్తులు సమయపాలన పాటించాలన్నారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ డిఎంహెచ్వో సంధ్య రాణి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ యువ నాయకులు సిహెచ్ నరేష్ గౌడ్, కిషోర్ గౌడ్‌లు అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో పారిశుధ్య సమస్యలు, మురికి కాలువలు, సిసి రోడ్లు, విధి దీపాలు ఏర్పాటు లాంటి అనేక సమస్యలు ఉన్నాయని వాటన్నింటినీ పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కాగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.



ఫొటో జర్నలిస్టులు నిరంతర శ్రామికులు

టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రతీ పనికి సమయ పరిమితి ఉంటుందని.. కానీ ఒక్క ఫొటో జర్నలిస్టు మాత్రం సమయ పరిమితి లేకుండా పగలు రాత్రి పని చేస్తూనే ఉంటాడని టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరేట్ మీటింగు హాల్‌లో మంగళవారం కేక్ కట్ చేసి వరల్డ్ ఫొటోగ్రఫీ డే నిర్వహించారు. ఫొటోగ్రాఫర్స్‌కి శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సమాచారాన్ని అందించడం, అవగాహన కల్పించడం, సమాజాన్ని ప్రశ్నించడం, మధుర స్మృతులు అందించడం, చరిత్రను చూపడం ఒక్క ఫొటోగ్రఫికే సాధ్యమన్నారు. ఫొటో జర్నలిస్టులు ఆర్థికంగా ఎంతో వెనకబడ్డారని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ.. ఒక ఫొటో సమస్యలు ఎత్తి చూపడంలో కీలకంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలో ఫొటోగ్రఫీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఫొటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్ మాట్లాడుతూ పాత డీపీఆర్వో కార్యాలయాన్ని ఫొటో జర్నలిస్ట్ భవన్ కు కేటాయించాలని జిల్లా పాలనాధికరిని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను టీ జి ఐ సి చైర్మన్, కలెక్టర్, ఎస్పీ వీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రూపేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ తొపాజీ అనంత కిషన్, విద్యావేత్త పూసల లింగాగౌడ్, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు, కొండాపురం జగన్, కూన సంతోష్, ఫొటో జర్నలిస్టులు మురళీ, కృష్ణ, అరిఫ్, సత్యం, సంతోష్, సతీష్,పవన్, నరహరి,కృష్ణ,సాయి తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని.. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సూచనలకు అనుగుణంగా రేపటి నుండి ప్రతి రోజు సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా వ్యాధులు ఉంటే సర్వే సిబ్బందికి తెలపాలని, అందుకు అనుగుణంగా వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ రక్షిత మంచి నీరు మాత్రమే తీసుకోవాలని, జ్వరం వస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆర్ఓ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ రాధిక, కుశీక్, 23వ వార్డ్ కౌన్సిలర్ ఎండీ జహంగీర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-మునిపల్లి

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరాహార దీక్షను జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) మునిపల్లి మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని జెడ్పీహెచ్ఎస్ మల్లికార్జునపల్లి, జెడ్పీహెచ్ఎస్ మునిపల్లి, మోడల్ స్కూల్ మనిపల్లిలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏండ్లు గడిచినా మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు నిర్వహించకపోవడం చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న టీచర్లకి జీవో 317 ఇంప్లిమెంటేషన్ చేయడంలో జాప్యం జరుగుతున్నదన్నారు. మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 21న ఇందిరాపార్క్ హైదరాబాద్‌లో ఒకరోజు నిరాహార దీక్ష ఉద్యమ కార్యాచరణకు నిర్ణయం జరిగిందని.. ఈ నిరాహార దీక్ష కార్యక్రమానికి మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరై దీక్షను జయప్రదం చేయాలన్నారు. మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలని, 010 హెడ్ కింద జీతాలు ప్రతినెల మొదటి తేదీన ఇవ్వాలన్నారు. హెల్త్ కార్డ్స్ ఇచ్చి ఉచిత వైద్యం కల్పించాలని, నోషనల్ సీనియారిటీ వర్తింపజేయాలన్నారు. కారుణ్య నియామకాలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి డి.మునేష్, ఎంఎస్‌టి ఎఫ్ నాయకులు సునీల్, మహేష్, ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోమలను నివారిద్దాం.. డెంగ్యూని అరికడిదాం

నవతెలంగాణ-జోగిపేట

జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో 'తెలంగాణ సాంస్కృతిక సారథి" సంగారెడ్డి జిల్లా కళాబృందం మంగళవారం అందోల్ మండలం రాంసానిపల్లి గ్రామంలో కళా ప్రదర్శన నిర్వహించారు. గ్రామాల్లో విస్తరిస్తున్న డెంగ్యూ జ్వరం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిలువకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. త్రాగునీరు వేడిచేసుకుని చల్లార్చి తాగాలని, ఎక్కువ రోజులు నిలువ చేసిన నీటిని తాగకూడదని అవగాహన కల్పించారు. కళాకారుల ఆటపాటలు గ్రామస్తులను అలరించారు. ప్రజలు చెత్తను బయట వేయకుండా పంచాయితీ చెత్త సేకరణ వాహనాల్లో మాత్రమే చెత్త వేసేలా ప్రజలకు అర్థమైయే రీతిలో ఆటపాటలతో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఆయిదాల సునీల్, డి.రమేష్, ఎస్.దుర్గేష్, పి.సంధ్య, ఇ.వినేష్, బి.నవీన్, జి.శంకర్ పాల్గొని కళా ప్రదర్శన నిర్వహించారు. గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



కాలుష్య జలాలతో గేదెలు మృత్యువాత

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని గడ్డపోతరం గ్రామపంచాయతీ పరిధిలో గల కిష్టయ్యపల్లి గ్రామానికి చెందిన రైతు బాశెట్టిగారి సాయికి చెందిన రెండు గేదెలు మంగళవారం మృత్యువాత పడ్డాయి. అయితే అవి కాలుష్య జలాలు తాగి మృత్యువాత పడ్డాయని.. ఆగ్రహం చేస్తూ కిష్టయ్యపల్లి గ్రామస్తులు రైతులు మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విచ్చలవిడిగా కాలుష్య రసాయన పదార్థాలను వదులుతూ స్వచ్ఛమైన ప్రకృతి వాతావరణాన్ని ధ్వంసం చేస్తూ పశువుల మృత్యువాతకు కారణం అవుతున్న సదరు పరిశ్రమలపై రక్షణ చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. మృత్యువాత గురైన గేదెలకు సంబంధించి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



నేటి భారత్ బందును విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కోహిర్

నేడు చేపట్టనున్న భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని మాల మహానాడు మండలాధ్యక్షులు జైపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 1న ఎస్సీ ఎస్టీల ఉపకులాల వర్గీకరణ ఇచ్చిన తీర్పును నిరసిస్తూ.. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి భీమ్సేన ప్రట్ బిల్ కలిసి నేడు భారత్‌బంద్‌ను మాలలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు









నవతెలంగాణ-పటాన్‌చెరు

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.

చిట్కుల్‌లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో డిజిటల్ విప్లవానికి నాంది పలికింది రాజీవ్‌గాంధీ అని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి పెద్ద పీట వేస్తూ పలు సంస్కరణలు తీసుకొని వచ్చి సాంకేతిక విప్లవాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని కొనియాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి కోసం విమానయానం టెలికమ్యూనికేషన్ కంప్యూటర్ల ఉత్పత్తులపై పన్నులు తగ్గించి ఆ రంగాన్ని ప్రోత్సహించాడన్నారు. ఆ మహనుభావుడిని ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణని ప్రపంచంలో అభివృద్ధి లో మేటిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొట్టు అశోక్, వి నారాయణ రెడ్డి,గోపాల్,వెంకటేశ్,మురళీ, రాజ్ కుమార్, లత, శశికళ, కృష్ణ,శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు మంగళవారం పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్యూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. 40 ఏండ్లకే భారతదేశ ప్రధానిగా పీఠాన్ని అవరోధించి చరిత్రకెక్కిన ఘనత వారిదే అన్నారు. టెలికమ్యూనికేషన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో విప్లవాత్మకైనా మార్పులను తీసుకొచ్చి ఐటి విప్లవ పితామహునుగా రాజీవ్‌గాంధీ పేరు చిరస్థాయిలో నిలిచిపోయిందన్నారు. రిక్షా పుల్లర్ నుండి విమాన చోదకుడి వరకు సెల్‌ఫోన్లో మాట్లాడుతున్నారంటే ఆ ఘనత రాజీవ్ గాంధీదే అన్నారు. రాజ్యాంగ పట్టిక 73 వ ఆర్టికల్ ల్లో మార్పులతో 73వ పంచాయితీ రాజ్ చట్టాన్ని తీసుకొచ్చి దేశ ప్రధానికి లేని చెక్ పవర్‌ని సర్పంచులకు కల్పించిన ఘనత వారిదే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఎస్‌కే ఆతిక్, పట్టణ కార్యదర్శి అబ్దుల్లా, యువరాజ్, మైనార్టీ అధ్యక్షులు ఫయాజ్ కాంగ్రెస్ నాయకులు వడ్డే గోపాల్, వడ్డే సంతోష్, హమీద్, కుంచాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఇంటి వద్ద ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ అభివృద్ధిలో రాజీవ్‌గాంధీ కృషి మరిచిపోలేదన్నారు.

జోగిపేట : పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ డాకూరి వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, శరత్ బాబు, చిట్యాల మధు, రాజశేఖర్,అనీల్, నందు, యాదగిరి, గౌహెర్ అలీ,అబ్బాస్ అలీ, సైలాన్, ఖలెద్, చోటు, ఫాజిల్, శరత్, రాజు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ గాంధీ చిత్రపటానికి జోగిపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్యాల మధు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతరత్న రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ.. దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని విస్తరించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. టెలికాం రంగంలో ఆధునిక సంస్కరణలు తెచ్చిన మహెూన్నత వ్యక్తి అన్నారు. ఆయన దేశ సేవలో దేశానికి ప్రాణాలు అర్పించిన గొప్ప వ్యక్తి అన్నారు. దేశ పౌరులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.

నవతెలంగాణ
మెదక్
3
బుధవారం | 21 ఆగస్టు 2024 | www.navatelangana.com

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

• ఎన్ హెచ్ఎఐ హైదరాబాద్ తెలంగాణ రీజినల్ అధికారి షేక్ రజాక్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఎన్‌హెచ్ఎఐ తెలంగాణ హైదరాబాద్ రీజినల్ అధికారి షేక్ రజాక్ అన్నారు. మంగళవారం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సెంటర్ జమ్మికుంట వద్ద ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పెద్దలు ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలన్నారు. ఎన్ హెచ్ఎఐ సంస్థ మొక్కలు నాటడంతో పాటు సంరక్షించడంలో కూడా ఎప్పుడు ముందుంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పిడి మధుసూదన్ రావు, గజ్వేల్ జాయింట్ అడ్మిన్స్టర్ రాజారావు, మహమ్మద్ రెహమాన్, రవిశంకర్, క్యూబ్ హైవేస్ రీజనల్ హెడ్ వసుంధర, శంకరంపేట్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెడ్ సుధాకర్ రెడ్డి, ఐఎంఎస్ మేనేజర్ కాజా, మొయినుద్దీన్ నిజాంపేట్ జిల్లా పరిషత్ విద్యార్థులు, ఎన్ హెచ్ ఎఐ ప్రాజెక్ట్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై రైతులు ఆందోళన చెందవద్దు

• రైతుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు ఏవో రాజశేఖర్



నవతెలంగాణ-చిలిపిచేడ్

రైతు రుణమాఫీ 2024 సంబంధించి మూడు విడతల్లో రైతులకు చెందిన రుణమాఫీ ఖాతాలో నిధులు ప్రభుత్వం జమ చేసిందని అన్నారు. సాంకేతిక కారణాలతో బ్యాంకు ఖాతాలు సరిగా లేనివి, కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు, ఆధార్ కార్డు తప్పులున్నవి, పాస్ బుక్ నెంబర్లు లేనివి, బ్యాంకు ఖాతాల్లో ఉన్న పేర్లతో ఆధార్లో ఉన్న పేర్లతో సరిపోని ఖాతాలు వంటి కారణాలవల్ల మరి కొంతమంది రైతులకు చెందిన రుణ ఖాతాల్లో నిధులు జమకాబడలేదు .ఈ రైతులకు చెందిన విజ్ఞప్తులను ఫిర్యాదులను స్వీకరించడానికి మండల వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రైతుల నుండి విజ్ఞప్తులను ఫిర్యాదులను తీసుకోవడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. రుణమాఫీకి సంబంధించి ఎలాంటి విజ్ఞప్తులు సమస్యలు సందేహాలు ఉన్న వారు మండల వ్యవసాయ అధికారులు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ భూపాల్, మండల రైతులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

• మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్



నవతెలంగాణ-టేక్మాల్

మండలంలో రుణమాఫీ కానీ రైతులు టేక్మాల్ రైతు వేదికలో దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ తెలిపారు. మంగళవారం అయన రైతువేదికలో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతులు పట్టాదారు పాస్ బుక్, లేదా బ్యాంక్ స్టేట్ మెంట్, బ్యాంక్ అకౌంట్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌లు అందించాలి తెలిపారు. దరఖాస్తు చేసుకునే రైతులు తమకు సహకరించాలి కోరారు.

పాఠశాలలో వృక్షాబంధన్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలం వెంకటాయపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శారద ఆధ్వర్యంలో రక్షాబంధన్ పండగ సందర్భంగా వృక్షాబంధన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.శారద మాట్లాడుతూ మానవులుగా రాఖీలు కట్టుకొని, ఒకరికొకరు నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష, అనే మాటతో రాఖీ పండుగను చేసుకుంటున్న తరుణంలో, వృక్షాలను కూడా మనమే రక్షించాలనే నూతన ఆలోచన విధానంతో విద్యార్థులతో వృక్షాలకు రాఖీలు కట్టిస్తూ వృక్షాలను రక్షించాల్సిందిగా నినాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.సిద్ధిరాములు, ఎన్.శివకుమార్, వసుధ, రతన్, బి.పద్మ, మల్లిక, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కాశీంపూర్ గ్రామానికి చెందిన కుంట మల్లేశం గత వారం రోజుల క్రితం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు కంటారెడ్డి, తిరుపతిరెడ్డి మృతుని కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నారా గౌడ్, కుంట యాదగిరి, చిందం కొమురయ్య, కుంట నర్సింలు, దండు ఎల్లం, జీడి చిన్న నారా గౌడ్, కంతు బిక్షపతి, దుండిగళ్ళ లింగం, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కోదండరాంను సన్మానించిన మురళీకృష్ణ.



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

ఎమ్మెల్సీ కోదండరాంను ఆయన సన్నిహితుడు పెద్దశంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన మురళీకృష్ణ మంగళవారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రాంతంలోని సమస్యలను ఎమ్మెల్సీకి వివరించడం తోపాటు వాటిని పరిష్కరించాలని కోరారు. పెద్ద శంకరంపేటలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన ఎమ్మెల్సీకి కోరారు. ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కోదండరాం పేర్కొన్నారని మురళీకృష్ణ వివరించారు.

చలో సిద్దిపేటకు బయలుదేరిన మున్సిపల్ నాయకులు



నవతెలంగాణ-తూప్రాన్

మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేపట్టిన చలో సిద్దిపేట కార్యక్రమానికి తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సిద్దిపేటకు బయలుదేరారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యేడిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డిని తూప్రాన్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కలిశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారమే రుణమాఫీ చేశాడని, 2 లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వెంటనే తన రాజీనామాను స్పీకర్ ఫార్మాట్లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ కు అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ నాయకులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారు పాసుబుక్ వారిగా రుణం మాఫీ చేయాలి

• భారతీయ కిసాన్ సంఘం డిమాండ్



నవతెలంగాణ-నిజాంపేట్: పట్టాదారు పాసుబుక్ వారిగా రుణం మాఫీ చేయాలని భారతీయ కిసాన్ సంఘం నాయకులు రాజేశ్వర్ రెడ్డి, సెనగపల్లి రాజలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో భారతీయ కిసాన్ సంగం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఒకే రేషన్ కార్డు ఉండి రేషన్ కార్డు మీద ఉన్న నలుగురు పట్టాదారుల రుణం మాఫీ కాలేదన్నారు. ఈ రెండు అంశాల పైన బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నాకు రైతు సంఘాల నాయకులు అందరూ వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ రన్నర్‌గా మెదక్ జిల్లా జట్టు

• ఫుట్ బాల్ జట్టును అభినందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హావేలి ఘనాపూర్

రాష్ట్ర స్థాయి మహిళల ఫుట్ బాల్ రన్నర్ మెదక్ జిల్లా జట్టు ఎంపిక కావడం పట్ల మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అభినందించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టును జిల్లా తెలంగాణ ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు నిజామాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి మహిళల ఫుట్బాల్ ఛాంపియన్షిప్‌లో రన్నరప్‌గా నిలిచిన ఉమ్మడి మెదక్ జిల్లా జట్టును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తన చాంబర్లో క్రీడాకారులను, వీరితోపాటు జాతీయస్థాయిలో జూనియర్ ఫుట్ బాల్ విభాగంలో బంగారు పథకం సాధించిన అంకిత్‌ను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యం కల్పిస్తుందన్నారు. మెదక్‌లోని ఇందిరాగాంధీ స్టేడియం మరమ్మత్తులను ఇప్పటికే పూర్తి చేసి ఫుట్ బాల్ మైదానాన్ని క్రీడాకారులకు అందుబాటులో తీసుకొచ్చామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయస్థాయిలో రాణించాలన్నారు. ఈ మధ్యనే క్రీడాకారుల అభ్యర్థుల మేరకు పుట్‌బాల్ మైదానం లెవలింగ్ చేయిస్తున్నట్లు వివరించారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న నగేష్ సంయుక్త కార్యదర్శి, శిక్షకులు ప్రకాష్, భాగ్యమ్మ, వినయ్ , బాణి, పుట్బాల్ అకాడమీ సభ్యులందరినీ కలెక్టర్ అభినందించారు.

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

• జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే వినాయక పండగ సందర్భంగా తీసుకోవాల్సిన చర్యల గురించి సిబ్బందికి వివరించారు. జిల్లాలో తమ తమ పోలీస్ స్టేషన్ పరిదిలలో కల సమస్యాత్మక గ్రామాలను పోలీస్ అధికారులు సందర్శించాలని సూచించారు. ట్రబుల్ మాంగర్స్ తరచుగా తగాదాలకు, నేరాలకు పాల్పడేవారిపై నిఘా ఉంచాలని, పీస్ కమిటీ మీటింగ్‌లు ఏర్పాటు చేసి మండపాల నిర్వాహకులతో మాట్లాడాలన్నారు. జిల్లాలో ఎక్కువగా నేరాలు జరిగే ప్రాంతాల్లో హాట్ స్పాట్‌లను ఏర్పాటు చేసి అదునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి క్రైమ్ మ్యాపింగ్ తయారు చేసి అక్కడ నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి తెలిపారు. క్రేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి ఛాలెంజ్‌గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి, క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి సిసి కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలోఆయా గ్రామాల పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, తూప్రాన్ డీ.ఎస్.పీ వెంకట రెడ్డి ,మెదక్ డీ.ఎస్.పీ ప్రసన్న కుమార్, సైబర్ క్రైమ్ డీ.ఎస్.పీ సుభాష్ చంద్ర బోస్, జిల్లా సీఐలు, ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

• దుర్గా వాహిని ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ



నవతెలంగాణ-మనోహరాబాద్

కోల్‌కత్తాలో జరిగిన మహిళా డాక్టర్‌పై అత్యాచారం కేసులో నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని దుర్గావాహిని జిల్లా బాధ్యురాలు రేఖల నిత్య డిమాండ్ చేశారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో మంగళవారం ఉన్నత పాఠశాల విద్యార్థులు, జేఎంజె పాఠశాల విద్యార్థులతో దుర్గావాహిని మహిళా విభాగం ఆధ్వర్యంలో కలకత్తాలో జరిగిన మహిళ డాక్టర్ పై జరిగిన చర్యను ఖండించారు. విద్యార్థులతో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం దుర్గా వాహిని సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి చర్యలు చేసిన వారిని వెంటనే గుర్తించి కఠిన శిక్షలు పడేవిధంగా ప్రభుత్వాలు స్పందించాలి. అదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, విద్యార్థినిలు, అమ్మాయిలు, చిన్న వయసు నుంచి ఆత్మరక్షణ విద్య లాంటివి నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో దుర్గా వాహిని సభ్యులు చెలిమెల వైష్ణవి, కుమ్మరి మౌనిక , కృతిక, బజరంగ్ దళ్ సభ్యులు, యువకులు, ఉపాధ్యాయులు, తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ నామినేషన్లను వేగవంతం చేయాలి

• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ఇన్స్ ఫైర్ నామినేషన్‌లను వేగవంతం చేయాలని, ఆరు నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డితో కలిసి ఇన్‌స్పైర్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల నుంచి ఐదు నామినేషన్లను ఆన్‌లైన్‌లో సెప్టెంబర్ 15వ తేదీ లోపు అప్లోడ్ చేయాలని, ఆ దిశగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. అన్ని పాఠశాలల నుంచి విద్యార్థుల నామినేషన్లను అప్లోడ్ చేసి జిల్లా నుంచి ఎక్కువమంది ఎంపిక అయ్యేటట్లు కృషి చేయాలన్నారు. విద్యార్థి పూర్తి వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఆధార్ నెంబర్, విద్యార్థి ఫోటో ప్రాజెక్టు రైట్ అప్‌ను అప్లోడ్ చేయాలన్నారు. తదుపరి నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ శాస్త్రవేత్తలు వీటిని పరిశీలించి అర్హత కలిగిన ప్రాజెక్టులకు రూ.10 వేలు సంబంధిత విద్యార్థి బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తారని తెలిపారు. వీటిని ఉపయోగించి ప్రాజెక్టు రూపొందించి జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొనాలని అన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ దగ్గర మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 80 జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం రాజీవ్ గాంధీ అమర్ రహే అంటూ కార్యకర్తలు భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని భారతదేశానికి తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పంజా మహేందర్, లింగం గౌడ్, నసీరుద్దీన్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, దేశెట్టి సిద్ధ రాములు నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, వై వెంకటేశం, లక్ష్మణ్ గౌడ్, ఎమ్మార్పీఎస్ శ్రీనివాస్, బాజీ రమేష్, లక్ష్మణ్ గౌడ్, సొమ్మ బాబు, మావురం రాజు, గరుగుల సుధాకర్, సామల రమేష్, బొమ్మెన మల్లేశం, లక్ష్మా గౌడ్, వెంకట్, భూమా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

భారత దేశ దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కొండాపురం రాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కీ శే భారతరత్న రాజీవ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను గుర్తు చేసుకున్నారు. రాజీవ్ గాంధీ ఆధునిక భారత దేశ నిర్మాణ కర్త అని, దేశంలో భారీ పరిశ్రమల స్థాపనతో దేశ స్వరూపాన్ని మార్చి వేసిన నిజమైన భారత ముద్దు బిడ్డ అని కొనియాడారు. రాజీవ్‌గాంధీ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, మండల ఫిషర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



జిమ్మెర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వన మహోత్సవం

• ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు



నవతెలంగాణ-మనోహరాబాద్

జిమ్మెర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. నేషనల్ హైవేలను గ్రీన్ కవర్‌తో నింపే దృక్పథాన్ని సాకారం చేసేందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వివిధ ప్రదేశాలలో జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్న ల్యాండ్ పార్సిల్స్‌లో మియావాకి ప్లాంటేషన్ను నాటడానికి ఓ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్టు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద మియావాకీ ప్లాంటేషన్, మాసివ్ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమం బ్యానర్‌ను నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, జి.యం.ఆర్ హైవేస్ హెడ్ శంకర్ గణేశన్, ఎం ఎస్ వి ఇండిపెండెంట్ ఇంజనీర్ హాజ్రాత్ రెడ్డి, జిమ్మెర్ హైవేస్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ, చేతులమీదుగా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేషనల్ హైవేలను గ్రీన్ కవర్‌తో నింపే దృక్పథాన్ని సాకారం చేసేందుకు, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) వివిధ ప్రదేశాలలో జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్న ల్యాండ్ పార్శిల్స్‌లో మియావాకీ ప్లాంటేషన్‌ను నాటడానికి ఒక ప్రత్యేక చొరవ తీసుకుంటుంది. మియావాకీ ప్లాంటేషన్లను స్థాపించడానికి వివిధ ప్రదేశాలలో 53 ఎకరాలకు పైగా మొత్తం భూభాగాన్ని గుర్తించినట్టు తెలిపారు. ఈ సందర్భగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భూ మండలంలోని సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారం అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ ప్రతినిదులు, జిమ్మెర్ పోచంపల్లి హైవేస్ ప్రతినిదులు, రక్ష సిబ్బంది, పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న కిష్టాపూర్ హల్ది డ్యాం



నవతెలంగాణ-తూప్రాన్

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో తూప్రాన్ మండలంలోని కిష్టాపూర్ హల్దీ డ్యాం వర్షపు నీటితో నిండిపోయి పొంగిపొర్లుతున్న దృశ్యం కనువిందు చేస్తున్నది. హల్దీ డ్యాం పొంగి పొంగడంతో రైతులు, మండల పరిధిలోని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

ఆగస్టు21 బుధవారం జాతీయమాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న బంద్‌ను మండలంలో విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య కోరారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆగస్టు 21న భారత్ బంద్ ప్రకటించడం జరిగిందని మాల సోదరులందరూ బంద్‌లో పాల్గొనాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలకు నష్టం జరుగుతుందని, గతంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని, బిజెపి ప్రభుత్వము మాలలకు అన్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుబాసి సంజీవ్, మాల మహానాడు మండల కార్యదర్శి బ్యాగరీ చంద్రం, నిజాంపేట అంబేద్కర్ సంఘం అధ్యక్షులు టంకరి లక్ష్మణ్ బండారి ఎల్లయ్య టంకరి నవీన్, బత్తుల శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరిస్తా

• నూతన తహశీల్దార్ నారాయణ



నవతెలంగాణ-చేగుంట

రైతుల సమస్యలు ఏమి ఉన్న తొందరగా పరిష్కరిస్తానని నూతన తహశీల్దార్ సి. నారాయణ పేర్కొన్నారు. చేగుంట మండల కేంద్రం నూతన తహశీల్దార్‌గా సి. నారాయణ మంగళవారం బాధితులు స్వీకరించారు. హవేలీ ఘనపూర్ నుంచి చేగుంటకు బదిలీపై వచ్చారు. చేగుంట డిప్యూటీ తహశీల్దార్‌గా స్వప్న ఇప్పటివరకు పదవి బాధ్యతలు నిర్వహించారు. రైతులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా తమకు తెలియజేయాలని, సాధ్యమైనంతవరకు న్యాయం చేస్తానని నారాయణ తెలిపారు.

పెద్దశంకరంపేటలో స్వచ్ఛందంగా బంద్

• హిందూ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు. అఘాయిత్యాలకు నిరసనగా మంగళవారం పెద్ద శంకరంపేటలో స్వచ్ఛందంగా వ్యాపార వాణిజ్య ఇతర సంస్థలు బంద్ పాటించారు. హిందూ సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు పెద్ద శంకరంపేటలో రామాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా యువకులు బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువులను రక్షించాలంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్లో ఉన్న హిందువులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విట్టల్ హిందూ సంఘాల ఐక్యవేదిక బాధ్యులు సుభాష్ గౌడ్, రాజన్ గౌడ్, కందుకూరి రవీందర్ సీతారామారావు, రవి వర్మ, సతీష్ గౌడ్, శ్రావణ్ కృష్ణమూర్తి వీరప్ప, ఆయా కుల సంఘాల బాధ్యులు, వాణిజ్య వ్యాపార సంస్థల బాధ్యులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గొట్టిముక్కులలో వర్షానికి కూలిన పెంకుటిల్లు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

గత రెండు రోజులుగా కురుస్తు న్న వర్షాలకు పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో అలిగే కిష్టమ్మకు చెందిన పెంకుటిల్లు సోమవారం రాత్రి వర్షాని కి కూలిపోయింది. ప్రస్తుతం వారికి నివాసం ఉండడానికి తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. కిష్టమ్మ కుటుంబ సభ్యులు కూలీ పనులు చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. వర్షానికి ఇల్లు కూలిపోవడంతో వారికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అర్హులైన అందరికీ రుణమాఫీ, రైతులు అధైర్య పడవద్దు

• మండల వ్యవసాయ అధికారి



నవతెలంగాణ-నార్సింగి

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ కాని వారి ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి తెలిపారు. మంగళవారం రైతు వేదికలో యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మూడు విడతలుగా రుణమాఫీ చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ జరుగుతుందని, రైతులు అధైర్య పడవద్దన్నారు. ఆగస్టు 31 లోపు నాలుగో విడత రుణమాఫీ అవుతుందన్నారు. గ్రామాల వారీగా బ్యాంకు వారిగా వివరాలు నమోదు చేస్తామన్నారు. ఈ సందర్భంగా యాదగిరితో పాటు నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిణి విజృంభన, జప్తి శివనూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య ఉన్నారు.

రుణమాఫీ కొందరికి వేసి మోసం చేస్తున్న కాంగ్రెస్



నవతెలంగాణ-నార్సింగి

ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణ మాఫీ అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. మండల కేంద్రంలో శేరిపల్లి తాజా మాజీ సర్పంచ్ చేప్యాల మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, పెద్ద తాండా పార్టీ అధ్యక్షుడు భాషా నాయక్‌లు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపై చెప్పింది ఒకటి చేసింది ఒకటని, దానిపై ప్రశ్నించిన సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు క్యాంప్ కార్యాలయంపై దాడి చేయడం పై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీ ల అమలు, వంద శాతం రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇరవై ఐదు వందలు తో సహా అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని, లేని పక్షం లో బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలి

• ప్రిన్సిపాల్ డా. కె. హుస్సేన్



నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రపంచ దోమల దినోత్సవం (ఆగస్టు 20) సందర్భంగా మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే హుస్సేన్ మాట్లాడుతూ మాట్లాడుతూ, దోమలు కుట్టకుండా పుట్టకుండా మనం జాగ్రత్త పడి అనేక రకాల జ్వరాల నుండి రక్షణ పొందవచ్చునని తెలియజేశారు. ఈ వర్షాకాలంలో దోమల వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, ఫైలేరియా వంటి వ్యాధులతో పాటు, ప్రత్యేకంగా ఎడిస్ ఈజిప్ట్ అను దోమ వలన రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా మెదక్ జిల్లాలోని పలు గ్రామాల్లో వేగంగా విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని, కావున విద్యార్థిని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జంతు శాస్త్ర విభాగాధిపతి ఎం వినోద్ కుమార్ సూచించారు. దోమల వల్ల కలిగే నష్టాలు, నివారణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐక్యు ఏసి కోఆర్డినేటర్ తిరుమల రెడ్డి, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ నాగేందర్ రావు, అధ్యాపకులు డాక్టర్ శరత్ రెడ్డి, శ్రీనివాస్, అంజయ్య, మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ నమోదు యాప్ పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



నవ తెలంగాణ - సిద్దిపేట

ఖాళీ స్థలం కొనుగోలు చేసిన వారు 2020 సంవత్సరంలో వచ్చిన ఎల్ఆర్ఎస్ ధరఖాస్తుల ఆన్లైన్‌లో నమోదు చేయు విధానాన్ని అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం దరఖాస్తును నేరుగా ఫీల్డ్ మీద వెళ్లి ఆన్లైన్‌లో దరఖాస్తు దారుని స్థలం వివరాలను ఎల్ఆర్ఎస్ ఇన్స్పెక్షన్ యాప్‌లో నమోదు చేయు విధానం పరిశీలించారు. డాక్యుమెంట్స్, ఒనర్షిప్ డాక్యుమెంట్, ఈ సి, స్థలం ఫోటోలు, స్థలం లొకేషన్ వంటి తదితర వివరాలను యాప్‌లో నమోదు చేయటాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రేరణ, టౌన్ ప్లానింగ్ అధికారులు నస్రీన్ భాను, దేవరాజు, తహసిల్దార్ కార్యాలయం, ఇరిగేషన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



- డాక్టర్ స్టువాడ్సన్

నవతెలంగాణ-మద్దూరు

ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లద్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్టువాడ్సన్ కోరారు. మండలంలోని రేబర్తి, గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ఎన్ సి డి స్క్రీనింగ్,డ్రై డే స్పెషల్ డ్రైవ్, రక్త నమూనా సేకరణ, యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్.స్టువాడ్సన్, మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఏ దేవదాస్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 10 గొర్రెలు మృత్యువాత



నవతెలంగాణ-మద్దూరు

కుక్కల దాడిలో పది గొర్రెలు మృత్యువాత పడిన సంఘటన మండలంలోని లద్నూరు గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మేకల బాలయ్య, తనకున్న గొర్రెలను రోజు మాదిరిగానే మేత మేపుకొని తీసుకువచ్చి సాయంత్రం తన దొడ్లో తోలి ఇంటికి వెళ్ళాడు. ఉదయం వచ్చి చూసేసరికి 10 గొర్రెలు కుక్కల దాడిలో మృత్యువాత పడినట్లు బాధితుడు విలేకరులకు తెలిపారు. పది గొర్రెలు మృత్యువాత పడడంతో తనకు లక్ష రూపాయల నష్టం వాటిల్లినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

వైభవంగా రాజరాజేశ్వరుడి రథోత్సవం



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో వెలసిన ప్రసిద్ధ శైవ క్షేత్రం రాజరాజేశ్వరుడి ఆలయంలో శ్రావణ మాస వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రతి ఏటా రాఖీపూర్ణిమ మరుసటి రోజున రాజరాజేశ్వరుడి రథోత్సవం కన్నుల పండుగ నిర్వహిస్తారు. అందులో భాగంగా మంగళవారం పార్వతి సమేత రాజరాజేశ్వరున్ని ప్రధాన రహదారిలో రథంపై ఊరేగించారు. ఈ ఉత్సవాల్లో 10 వ,11వ వార్డుల కౌన్సిలర్లు కూరపాటి బంగారయ్య, నందాల శ్రీజ శ్రీకాంత్ పాల్గొని రథాన్ని లాగారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల దండకాలు,భజనలతో లచ్చపేటలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్‌ను కలిసిన కమిషనర్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ప్రేరణ చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సుని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చారు.

నంగునూరులో మార్కండేయ స్వామి శోభ యాత్ర



నవతెలంగాణ-నంగునూరు

రాఖీ పౌర్ణమి (నూలు పౌర్ణమి) సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మార్కండేయ స్వామి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా మార్కండేయ స్వామి విగ్రహాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలు మంగళ హారతులతో స్వామికి స్వాగతం పలికారు. చిన్నారులు నృత్యాలు చేస్తూ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు పద్మశాలి సమాజం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కుల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజకుమారుని కలిసిన గజ్వేల్ నేతలు



నవ తెలంగాణ- గజ్వేల్

రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన వల్ల కాటి రాజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలవడం వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా అధ్యక్ష గెలుపు మన రాష్ట్ర పద్మశాలి కుల బాంధవులు అందరు గెలుపుగా భావించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గాడి పల్లి విజయ్ తలకొక్కుల రాజేశం. మంగళపల్లి సత్యనారాయణ ,అబ్బ గౌని రాజ్ కుమార్, హైదరాబాదులో రాజ్ కుమార్ నివాసంలో ఈరోజు రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులుగా గెలుపొందినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ వనిత వారి ఆధ్వర్యంలో పద్మ పుట్టినరోజు సందర్భంగా వారి కూతుళ్ళు నవత, స్వప్నల ఆర్థిక సహాయంతో పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో వృద్ధులకు 50 కిలోల బియ్యం, అన్నదానం చేసినట్లు అధ్యక్షురాలు వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నాయకులు కొమురవెల్లి అనిత, బాలకిషన్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

గీతాదేవి అంత్యక్రియల్లో పాల్గొన్న

- ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ కేజీబీవీ పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న గీతాదేవి (వైష్ణవి) (38) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. మంగళవారం మూడు చింతలపల్లి మండలం స్వంత గ్రామమైన లక్ష్మాపూర్‌లో అంత్య క్రియలు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి ,పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డిలు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మృతురాలు కుటుంబానికి పీఆర్టీయూ సంక్షేమ నిధి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్. రామకృష్ణారెడ్డి, తుమ్మ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రజిత వెంకటేశ్వర్ రెడ్డి , సీనియర్ నాయకులు మధు, సువర్ణ, కవిత, కెజీబీవీ ఎస్‌వో భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయునీలు, తదితరులున్నారు.

అంతిమయాత్ర లో పాల్గొన్న టీఎస్ యుటీఎఫ్ జిల్లా కమిటీ

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ కేజీబీవీలో మ్యాథ్స్ సీఆర్టీగా విధులు నిర్వహిస్తున్న వి .గీతాదేవి (వైష్ణవి) (38) అకాల మరణం చాలా బాధాకరమని టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం ఆమె మృతి పట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మృతురాలు అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎస్.కే. వలి అహ్మద్, ప్రధాన కార్యదర్శి టి.యాదగిరి, జిల్లా కార్యదర్శి జి. వెంకట్ కిరణ్, నాయకులు రాంచంద్రం, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేసిన మంత్రి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని 7వ వార్డ్‌కి చెందిన సయ్యద్ సాధిక్ (6) ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందగా మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏడీ ఈ శ్రీనివాస్, ఏఈ శశిధర్ రెడ్డి, కౌన్సిలర్ చిత్తారి పద్మ పాల్గొన్నారు.

పగలు వెలుగులు.... రాత్రుళ్లు చిమ్మ చీకట్లు ....!

- గ్రామాల్లోని సమస్యలను పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్లు
- గ్రామాల సందర్శనలు అంతంతే
- రాత్రి వేళల్లో భయటకు రావాలంటే జంకుతున్న జనం
- చిమ్మనీ చీకట్లో బయటకేళ్ళేదెట్ల సార్లు
- సమస్యలను సెక్రటరీల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోవట్లేదని ఆరోపణ
- ఉన్నతాధికారులకైనా సమస్యలను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

వాళ్లు పట్టణాలకు దూరంగా ఉన్న పల్లెలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పని చేసే అధికారులు. వారి దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను బాధ్యతయుతంగా పరిష్కరించాల్సిన బాధ్యత వారిది వారే.మరో వైపు గ్రామీణ ప్రాంతాల్లోని ఆ గ్రామపంచాయతీలకు (పల్లెలకు) బాసులు .2024 (ఇటీవల)లో జరిగిన ఎమ్మెల్యే, ఎంపి ఎన్నికల ముందు గ్రామపంచాయతీల్లోని సర్పంచుల పదవులు ముగియడంతో అధికారులకే పూర్తిగా గ్రామ పంచాయతీల పాలన బాధ్యతలు ప్రభుత్వం అప్పగించింది. దాదాపు 6 నెలలు కావస్తున్నా గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను ప్రత్యక్షంగా, పరోక్షంగా వారి దృష్టికి తీసుకెళ్ళినా సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇక స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల సందర్శనలు చేయకుండా తమ సమస్యలను ఏం పరిష్కరిస్తారని పలువురు అంటున్నారు. గ్రామాల్లో అధికారులు మాత్రం కేవలం జిల్లా ఉన్నాతాధికారులు పర్యవేక్షించినప్పుడే కనిపిస్తున్నారనే విమర్శలు ముటగట్టుకుంటున్నారు.

ఉమ్మడి దుబ్బాక మండలంలో ఇదే దుస్థితి

ఉమ్మడి దుబ్బాక మండల పరిధిలో మొత్తం 30 గ్రామాలు ఉన్నాయి. ఐతే పలు గ్రామాల్లో పగటి వేళల్లో విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. ఇలా 24 గంటలు వెలుగుతుండటంతో కరెంట్ బిల్లుల మోత మోగుతుంది. మరోవైపు ఆయా గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న అన్ని కాలనీలల్లో రాత్రి వేళల్లో కాలనీ వాసులవసరం కోసం బయటకు వెళ్లేందుకు స్తంభాలపై బల్బులు అమర్చి, ప్రత్యేకంగా స్విచ్ బోర్డులను ఏర్పాటు చేశారు అధికారులు. ఇక ఒక కాలనీ మొత్తానికి రాత్రి వేళల్లో బల్బులు వెలగడానికి (విద్యుత్ సరఫరా కోసం) ఒకే చోట స్విచ్చులను అమర్చారు. ఐతే గత కొంత కాలంగా విద్యుత్ స్తంభాలకు అమర్చిన బల్బులు నిరంతరం వెలుగుతుండగా, మరికొన్ని చోట్ల రాత్రి వేళల్లో పని చేయడంలేదు. దీంతో రాత్రి వేళ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అంటిముట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

ఈ ఏడాది ఫిబ్రవరి 1తో సర్పంచులు,వార్డ్ మెంబర్ల పదవీకాలం ముగిసింది. గ్రామ పంచాయతీ ఎన్నికల గడువు ఉండటంతో గ్రామాల పరిపాలన బాధ్యతలను అధికారులకే అప్పగించారు. ఇక జిల్లాలోని ప్రతి మండలానికి ఓ ప్రత్యేకధికారితో పాటు, ఆయా గ్రామాలకు తహసిల్దార్, ఎంపిడీవో,ఎంపివో, గ్రామ పంచాయతి సెక్రటరీలను జిల్లా కలెక్టర్,జిల్లా పరిపాలన అధికారులు నియమించిన సంగతీ అందరికీ తెలిసిందే.ఆ తర్వాత ఎమ్మెల్యే , ఎంపీ ఎన్నికలు జరిగాయి.కానీ గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, సెక్రటరీలు పేరుక పోయిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడంలేదని వాపోతున్నారు. గ్రామాల్లోని అన్ని వార్డుల్లో అధికారులు తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించాల్సింది పోగా ఆ సమస్యలను అంటిముట్టనట్టు వ్యవహరించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గ్రామాలను సందర్శించడంలో అధికారుల పట్టింపు అంతంత మాత్రంగానే ఉండటంతో అధికారుల పని తీరు, వ్యవహర శైలిపై ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఆరు నెలలకు పైగా అవస్థలు

సర్పంచుల పాలన ముగియక ముందే గ్రామాల్లో విద్యుత్ స్థంబాలపై ఉన్న బల్బులు సరిగా వెలగడం లేదు.మరోవైపు గ్రామాల్లోని ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న స్తంభాలు రాత్రి వేళల్లో వెలగక పోవడంతో చిమ్మ చీకట్లోనే భయంతో ప్రజలు ప్రయాణాలు సాగిస్తున్నారు. ఆరునెలలకు పైగా అవస్థలు పడుతున్నా తమ బాధను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలో శ్రద్ధ చూపడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థంభాలపై విద్యుత్ అంతరాయం ఉన్న వార్డుల్లో, ప్రధాన కూడళ్లలో గ్రామ సెక్రటరీలు విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడంలో విఫలమవుతున్నారనే ఆపవాదు ప్రజల్లో నెలకొంది. ఇకనైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుంటే తప్ప విద్యుత్ స్థంబాలపై అమర్చి న బల్బులు రాత్రి వేళల్లో వెలిగే అవకాశం లేదు.

కుర్చీలకే పరిమితమవుతున్న అధికారులు

స్వామి చరణ్ మాజీ ఉప సర్పంచ్



గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపడం లేదు. సర్పంచుల పాలన ముగిశాక అధికారులు సమస్యలను గుర్తించడంలో విఫలమయ్యారు. గ్రామాల్లో సెక్రటరీలు ప్రభుత్వ కార్యక్రమాలకు తప్ప మిగతా రోజుల్లో గ్రామాలను పూర్తిగా సందర్శించిన దాఖలాలు లేవు. విద్యుత్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తే తూతూ మంత్రంగా పని చేశారు. పూర్తి స్థాయిలో స్తంభాలకు బల్బులు వెలిగేలా చూడాలి. స్విచ్ బోర్డులు, బల్బులు వెలగని చోట అధికారులు మరమ్మత్తులు చేపట్టాలి.

సమస్యను సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకునే నాథుడే లేరు

డి. కర్ణాకర్ తిమ్మాపూర్



స్పెషల్ ఆఫీసర్ల పాలన వచ్చాక గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయి. అధికారులు గ్రామాలను పూర్తి స్థాయిలో సందర్శించి సమస్యలు తెలుసుకున్న రోజులు లేవు. కేవలం ఉన్నతాధికారులు వస్తే మాత్రమే కనిపిస్తున్నారు. ఒకటో వార్డులో కరెంట్ పోల్ మీద ఉన్న బల్బులు వెలగడం లేదని సోషల్ మీడియా ద్వారా సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లినా కనీస స్పందన కూడా లేదు. అధికారులు ఏ మేరకు పని చేస్తున్నారో తిమ్మాపూర్ ప్రజలకు అర్థమవుతుంది. బాధ్యతాయుతంగా పని చేయాల్సిన అధికారులు ఏం పట్టనట్టు వ్యవహరించడం ప్రశ్నార్థకంగా మిగిలిపోతుంది.

రాత్రి వేళల్లో ఇబ్బందులే

గన్నెబోయిన సతీష్ గౌడ్



గ్రామంలోని పలు కాలనీల్లో రాత్రి వేళల్లో విద్యుత్ స్థంబాలపై ఉన్న బల్బులు వెలగడం లేదు. మరోవైపు తిమ్మాపూర్ నుంచి పద్మనాభునిపల్లి వరకు ఉన్న రహదారిపై పక్కన ఉన్న స్థంబాలపై బల్బులు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో ఆ దారి గుండా ప్రజలు ప్రయాణించాలంటే భయపడుతున్నారు. సాయంత్రం సమయంలో సిద్దిపేటకు చదువుకునేందుకు వెళ్లిన పిల్లలు రావడానికి కూడా కష్టతరం అవుతుంది.ఒకవైపు తిమ్మాపూర్, పద్మనాభునిపల్లి, అందె వరకు రోడ్డు మరమ్మతులకు నోచుకోవడం లేదంటే ఆ దారి గుండా విద్యుత్ సమస్య వెంటాడుతోంది.వెంటనే అధికారులు సమస్యను పరిష్కరించాలి.

ధరణిలోని లోపాలు సవరించాలి



నవ తెలంగాణ-గజ్వేల్ రూరల్

ధరణిలోని లోపాలు సవరించాలని గజ్వేల్ రైతు నాయకుడు చేతి రెడ్డి లింగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రైతులతో కలిసి గజ్వేల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీగా ఆర్డిఓ కార్యాలయం వరకు వెళ్లి అక్కడ ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేతిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ నిజాం రాజుల పాలనలో ఉండబడే విధానంలో ఉండే జాగిర్దారులు, భూస్వాములు, ఇనామ్ దారులు, దేశముఖ్‌లకు ఒక్కొక్కరికి ఒకరకం విదానంగా వందల ఎకరాల నుంచి వేల ఎకరాలుగా కొన్ని గ్రామాలు గ్రామాలుగా వారి ఆధీనంలో ఉండి కుటుంబ యజమాని మీదనే పట్టా హక్కు ఉండేదన్నారు. అందులో నుంచి కొందరు రైతులు భూములు కొనాలన్న ఒక దగ్గర కలిసి నమ్మకమైన వ్యక్తితో కొంటే ఆ పట్టా హక్కులు కొన్న యజమాని పేరు మీద కల్పించే వారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రెవిన్యూ చట్టాన్ని అమలుపరుస్తూ 1954లో కాస్రా పహాని రాసుకుంటూ కాస్తు చేసే రైతులకు పట్టా హక్కులు కల్పించారు. ఇంకా భూస్వాములు వారి భూములు అమ్మకాలు చేసినప్పుడు వారి భూముల వద్దకు వెళ్ళినప్పుడు వెళ్లే తోవ విడిచిపెట్టి అమ్మకాలు జరిపే వారన్నారు. తోవ విడిచిన భూములు ఉండటం వల్ల చిన్న చిన్న నెంబర్ కొన్ని మిగిలిపోయాయన్నారు. రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ ధర ఎక్కువ ఉండటంతో రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోలేక సాదా బైనమాలోనే ఉన్నరన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వలన భూస్వాములకే పట్టా హక్కులు కల్పించారన్నారు. కబ్జాలో ఉన్న రైతులు కొందరు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకుని నష్టపోయారన్నారు. డబ్బులు ఇవ్వనని రైతులు కొంత భూమి వదులుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. అటువంటి భూములను, తొవ్వల భూములను అవకాశవాదులకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ధరణి రికార్డు ప్రకారము భూమ్మీద హద్దులు వేయించుకొని, రిజిస్ట్రేషన్ చేయించుకొని కోర్టుకు వెళ్లి ఇంజిషన్ ఆర్డర్ తెచ్చుకుని రైతులను భయంభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. వెంటనే రెవెన్యూ నిజ నిర్ధారణ కమిటీ వేసి రైతు వేదిక ద్వారా పరిశీలన చేసి భూ యాజమాన్య దారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకుడు రాజేశం, రైతులు, సిహెచ్ నారాయణరెడ్డి, చెక్కిల్ల శ్రీనివాస్ గౌడ్, బోయిని యాదయ్య, మర్కంటి నరసింహులు, గుండ్ర నర్సయ్య, ఎండి షరీఫ్, కానుగంటి విట్టల్, నాగపూరి రమేష్, కదుల్ల కుమార్, బోయిని పుష్ప, గట్టు ఆంజనేయులు, కొలుపుల సాగర్, బెదరమైన బిక్షపతి, పూదరి నరసింహులు పాల్గొన్నారు.

రైతులను రుణవిముక్తులను చేయడం సాహసోపేతమైన నిర్ణయం


- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్



నవతెలంగాణ-మర్కుక్

రైతులను రుణవిముక్తులను చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్ అన్నారు. మంగళవారం మర్కుక్‌లో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ సమస్యలపై ప్రభుత్వం పరిష్కార కేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షనియమన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా ఈ పథకాన్ని అమలు చేసిందన్నారు. సాంకేతిక సమస్యలను సెటిల్ చేసి, ఇంకా రాని రైతులకు సైతం రుణమాఫీ వర్తింపజేస్తామని హామీనిచ్చారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పదేండ్లు మోసం చేసిందన్నారు. 2014 తర్వాత రుణమాఫీ గురించి మాట్లాడలేదని విమర్శించారు. సాంకేతిక కారణాలతో కొందరికి రుణమాఫీ జరగలేదనీ, వారికి కూడా నూటికి నూరు శాతం మాఫీ జరుగుతుందన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మండలంలో మండల వ్యవసాయాధికారులకు బాధ్యతలు అప్పగించారని, వారు రుణమాఫీ కానీ రైతుల వివరాలను తీసుకుని పోర్టల్లో అప్లోడ్ చేస్తే మాఫీ వర్తిస్తుందన్నారు. కొన్ని ఖాతాల్లో వివరాలతో పాటు రేషన్ కార్డులు సరిగ్గా లేకపోవడంతో సమస్యలు ఎదురయ్యాయని వివరించారు. రైతుల దగ్గరకు వ్యవసాయ అధికారులు స్వయంగా వెళ్లి వారి వివరాలను పరిశీలించి రుణమాఫీ సిఫారసు చేస్తారని వివరించారు. అర్హత ఉన్న ప్రతీ రైతుకు కచ్చితంగా రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. ప్రకృతి విపత్తుతో నష్టపోయిన రైతులను బీఆర్ఎస్ ఎప్పుడూ ఆదుకోలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం సాయం చేసిందని గుర్తు చేశారు. రైతులను గందరగోళ పరిచేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. పంటరుణాల ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉందన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన సర్కారు, దేశంలో మరేదీ లేదన్నారు. అనర్హులు అంటూ ఎవరూ ఉండరని స్పష్టం చేశారు. 2 లక్షల కంటే ఎక్కువగా అప్పు తీసుకుంటే, పై మొత్తాలను చెల్లిస్తే వెంటనే రుణమాఫీ అమల్లోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు శంకర్ గుప్తా, మండల మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, యూత్ అధ్యక్షులు నర్సింలు, పాతూరు గ్రామ అధ్యక్షులు నర్సింలు, కనకయ్య రవి నర్సింలు, కార్తీక్, కనకయ్య, తదితరులున్నారు.

రాఖీ పండుగ రోజున తీవ్ర విషాదం



నవతెలంగాణ-మిరుదొడ్డి

రాఖీ పండుగ రోజున తీవ్ర విషాదం చోటుచేసుకుంది జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామ వద్ద బొంపల్లి నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. గ్రామానికి చెందిన రామ గౌడ్ క్షతగాత్రులను కాపాడేందుకు కారులో ఉన్న వారి వద్దకు చేరుకొని గాయపడిన వారిని బయటికి తీస్తున్న క్రమంలో, వెనక నుంచి అతివేగంగా వచ్చిన ఆటో కారును వెనుక నుంచి ఢీ కొట్టింది. కారు ప్రమాదంలో గాయపడిన వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్న రామ గౌడ్‌ను ఆటో బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మహిళకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం మూలంగానే నిండు ప్రాణం బలి తీసుకోవడం జరిగిందని స్థానికులు వాపోయారు. ప్రమాదంలో గాయపడిన వారికి సహాయం చేయడానికి వచ్చిన రామ గౌడ్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. రాఖీ పండుగ రోజున విషాదం చోటు చేసుకోవడంతో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- గజ్వేల్ సీఐ బి.సైదా



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ సీఐ బి.సైదా అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తునందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు కుంటలు, బావులు, నదులు, నిండి ఉన్నాయన్నారు. కాబట్టి అవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రాకూడదని పేర్కొన్నారు.ముఖ్యంగా వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, ముట్టుకోకుండా ఉండాలన్నారు. పిల్లలను ఎక్కడికి వెళ్లకుండా తల్లి తండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.

వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

ఇంట్లో కరెంట్ స్విచ్ బోర్డు వేసేటప్పుడు తడి చేతులతో ముట్టుకోవదని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు. పాత పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని, బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 100 కాల్ చేస్తే ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా సీఎంఆర్ఎఫ్

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఆరోగ్యాల బారిన పడ్డ పేద కుటుంబాలను సీఎం సహాయ అనేది ఎంతో అండగా నిలుస్తుందని హుస్నాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంకచందు అన్నారు. మంగళవారం హుస్నాబాద్ మండలంలోని మాలపల్లి కుచనపల్లి పందిళ్ళ పొట్లపల్లి గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో వైద్య సేవలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న, అత్యవసరం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుండి పనిచేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్నరాజు, మాలపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల మల్లికార్జున్, కుచనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి రాజు, మడప పెద్దిరెడ్డి, ఇరుగు సారయ్య, పందిళ్ళ గ్రామ శాఖ అధ్యక్షులు కుమారస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ మాందాటి రమ వెంకట్ రెడ్డి, బొమ్మగాని అంజయ్య గౌడ్, పొట్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గాలి పల్లి శ్రీనివాస్, కర్ర రవీందర్ రెడ్డి, మార్క్ అనిల్, నాగరాజుచారి తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న ఏఈఓ ప్రశాంత్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ- రాయపోల్

రాయపోల్ క్లస్టర్ పరిధిలో వ్యవసాయ విస్తరణ అధికారిగా రైతులకు ఉత్తమ సేవలందించిన ప్రశాంత్ బదిలీపై వెళ్లడం బాధాకరమని తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం రాయపోల్ రైతు వేదికలో రైతులు, వివిధ పార్టీల నాయకులు వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుంచి మండల కేంద్ర ఏఈఓ గా బాధ్యతలు చేపట్టి ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి రైతు సమస్యలపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వ్యవసాయంలో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని రైతులకు అందే విధంగా కృషి చేశాడన్నారు. రైతులకు తెలువని సమాచారం కూడా ఆయనే స్వయంగా ఫోన్ ద్వారా తెలుసుకొని సమస్యలను పరిష్కరించేవాడన్నారు. అలాంటి మంచి వ్యక్తి మరోచోటికి బదిలీ కావడం ఎంతో బాధాకరంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఏఈఓ ప్రశాంత్ మాట్లాడుతూ తాను మొదటగా రాయపోల్ క్లస్టర్‌కు వచ్చినప్పటి నుంచి ప్రతి రైతు, నాయకులు, మీడియా మిత్రులు సహకారం ఎనలేని దన్నారు. వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 8 సంవత్సరాలుగా క్లస్టర్ పరిధిలోని రైతులకు శక్తి మేరకు సేవలందించడం జరిగిందన్నారు. ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన రైతులకు ఎలాంటి అవసరం ఉన్న ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే వెంటనే వాటి వివరాలు రైతులకు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు సత్తు అశోక్ రెడ్డి, జగపతి రెడ్డి, బాసం నరసింహారెడ్డి, కొత్తపల్లి సత్యం, వడ్డేపల్లి లింగం, దాసరి బాల్ నర్సయ్య, గడ్డమీద దుర్గయ్య,గడ్డి వెంకట్ రెడ్డి, వడ్డేపల్లి రాజా గౌడ్, నీల స్వామి, కొత్తపల్లి స్వామి, క్లస్టర్ పరిధిలోని ఆయా గ్రామాల రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో రాజీవ్ గాంధీ తనదైన ముద్ర

- మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి

భారత దేశ ప్రధాన మంత్రిగా పరిపాలనలో గొప్ప సంస్కరణలు, విధానాలు అమలు చేసి రాజకీయాల్లో రాజీవ్ గాంధీ తనదైన ముద్ర వేసుకున్నారని మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి కొనియాడారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, ఉపాధ్యక్షుడు కర్రావుల శంకర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, యువజన మండలాధ్యక్షుడు మంకాలి ప్రవీన్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, బోనాల మల్లేశం, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, జెల్లా ప్రభాకర్, శెట్టి రాజు, బైర సంతోష్, జేరిపోతుల మధు తదితరుల హాజరయ్యారు.

రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి , భారతరత్న రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకట్ స్వామి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద పొడుగు బలహీన వర్గాల కోసం ఎంతగానో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోతారెడ్డి పేట తాజా మాజీ ఎంపీటీసీ మంద చంద్ర సాగర్, మాజీ టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లె అనిల్, అక్బర్ పేట గ్రామ అధ్యక్షుడు కూతురి చందు,భూంపల్లి గ్రామ అధ్యక్షుడు ఎల్లన్న సురేందర్ రెడ్డి, బేగంపేట గ్రామ అధ్యక్షుడు ఉద్ధమారి సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్తే వెంకటేశం, షేర్ పల్లి స్వామి, ఉద్ధమారి నవీన్, పుల్లని ఎల్లయ్య, పొట్టేల స్వామి తదితరులు పాల్గొన్నారు.

పంట రుణమాఫీ కానీ రైతుల నుంచి వివరాల సేకరణ



నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ ప్రభుత్వం మోస పూరిత హామీలతో గద్దెనెక్కిందని పంట రుణమాఫీ పూర్తిగా చేయడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి అన్నారు, ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రెండు లక్షల రుణమాఫీలో. రుణమాఫీ కానీ రైతుల నుంచి వివరాల సేకరణ చేయాలని. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రుణమాఫీ కానీ రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బిడ్డల విజయ్, మాజీ సర్పంచులు రేఖ, సుజాత, రేణుక, ఉప సర్పంచ్ కనకయ్య, హనుమతండ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింహ నాయక్, ఉపాధ్యక్షుడు సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మంద రాజు, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి లింగాల సంపత్, ఆప్షన్ నెంబర్ ఎనగందుల యాదగిరి, సోషల్ మీడియా ధారావత్ సంతు, రైతు కోఆర్డినేటర్ గడిపే వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో మహిళలకు రక్షణ లేదు

- డాక్టర్‌పై అత్యాచారం హత్య చేసిన దుండగులను ఉరి తీయాలి
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఇటీవల కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం హత్య చేసిన దుండగులను బహిరంగంగా ఉరితీయాలని సిపిఐ రాష్ట్ర సంఘ సభ్యులు గడిపే మల్లేష్ డిమాండ్ చేశారు. అత్యాచారం హత్య జరిగిన సంఘటన దేశ ప్రజలను కుదిపేసిందని, దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా మహిళలకు ఇంకా స్వాతంత్ర్యం రాలేదని అన్నారు.మహిళల రక్షణ కోసం ఎన్ని చట్టాలు తెచ్చిన మోడీ పాలనలో రక్షణ లేదన్నారు. ఢిల్లీలో నిర్భయ ఘటన బస్సులో, జూనియర్ డాక్టర్ పై ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక మంది సిబ్బంది జనాలు కలిగి ఉన్న ప్రదేశంలో ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. హత్యకు పాల్పడిన వారిని బహిరంగంగా ఉరి తీయాలని, ఇలాంటి సంఘటనలు మరోసారి ఎక్కడ కూడా జరగకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా కఠినతరమైన చట్టాలను తేవాలని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు.

రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మంగళవారం అక్కన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ 1984లో రాజీవ్ గాంధీ భారత ప్రధానిగా పదవిని చేపట్టారని అన్నారు. ఈయన హయాంలోనే టెలి కమ్యూనికేషన్, కంప్యూటర్ రంగాలు బాగా డెవలప్ అయ్యాయని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అందే పాఠశాల ఉపాధ్యాయుడు రాములు సంతాప సభ



నవతెలంగాణ-మిరుదొడ్డి

అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన యాసరేని రాములు సంతాప సభ మిరుదొడ్డి మండలం అందే ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జరిగింది. పాఠశాలలో పనిచేస్తున్న రాములు అకాల మృతి చెందడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి అధ్యక్షతన సంతపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభుదాస్, మండల నోడల్ అధికారి ప్రవీణ్ బాబు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు మాట్లాడారు. రాములు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ, రాజేశ్వర్ స్రవంతి, సురేఖ స్థానిక వైద్య సిబ్బంది అంగన్ వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు ప్రవీణ్, యాదగిరి, మహర్షి లక్ష్మీనారాయణ, చుక్క శంకర్, కుమార్, సత్యం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నేటి భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ -నంగునూరు

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ బుధవారం చేపట్టే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ సానాదుల బాల పోచయ్య, కో కన్వీనర్ అల్లిబిల్లి నర్సింగారావులు పిలుపునిచ్చారు. మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో వారు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ తీర్పు సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాముల వెంకటేశ్వర్లు, జాజాల కనకరాజు, సంఘం సభ్యులు పులి రవి, దాసరి కిషన్, దాసరి రమేశ్, రాగుల కృష్ణ, నీల రాకేశ్, బడె రాజయ్య రాగుల కనకయ్య, బోజు రమేశ్, అల్లిబిల్లి కనకరాజు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ కార్యవర్గానికి నియామక పత్రాలందజేత



నవతెలంగాణ-బెజ్జంకి

నూతన మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గానికి మంగళవారం ప్రజా భవనంలో మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నియామక పత్రాలందజేశారు. ఏఎంసీ చైర్మెన్, వైస్ చైర్మెన్‌గా నియామకమైన పులి క్రిష్ణ, చిలువేరు శ్రీనివాస్, సభ్యులను ఎమ్మెల్యే సత్యనారాయణ శాలువ కప్పి సన్మానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామాల వివిధ అనుబంధ అధ్యక్షులు, కార్యకర్తలు హాజరయ్యారు.

మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టిన కారు

- ఒకరికి తీవ్రగాయాలు



నవతెలంగాణ-కొండపాక

మోటార్ సైకిల్‌ను కారు ఢీకొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి బందారం కూడలి వద్ద మంగళవారం సాయంత్రం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. బందారం నుంచి అంకిరెడ్డిపల్లి వైపు వెళ్తున్న మోటార్ సైకిల్‌ను దుద్దెడ నుంచి బందారం వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టి రోడ్డు కిందికి దూసుకెళ్లింది. దాంతో మోటార్ సైకిల్ పైన ఉన్న నంగునూరు మండలం ముంద్రాయి గ్రామానికి చెందిన సురేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆయనను సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



నవతెలంగాణ- రాయపోల్

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం వీరానగర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలో వీరానగర్ గ్రామానికి చెందిన నిమ్మరాజు స్వామి (40) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. మంగళవారం ఉదయం ఇంట్లో కుటుంబ సభ్యులందరితో భోజనం చేసిన తర్వాత చేపల వేటకు వెళ్తానని కుటుంబ సభ్యులకు చెప్పి గ్రామంలోని తుమ్మకుంట చెరువుకు వెళ్ళాడు. చెరువులోకి దిగి చేపలు పట్టే క్రమంలో చేపల వల కాళ్లకు చుట్టుకుని ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. నీటిలో మునిగేటప్పుడు అరుపులు విని చెరువు దగ్గర ఉన్న స్థానికులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. స్వామి అప్పటికే చెరువులో మునిగిపోయాడు. స్వామి ఆచూకీ కోసం చెరువులో గాలింపు చర్యలు చేపట్టి గట్టుకు చేర్చారు. అప్పటికే ఆయన మృతి చెందాడు. పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు స్వామి భార్య నిమ్మరాజు లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్సై విఘ్నేశ్వర్ రఘుపతి తెలిపారు.

భారీ వర్షాల కారణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రాబోయే ఐదు రోజులు రాష్ట్ర మొత్తం భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలి



నవ తెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

భారీ వర్షాల కారణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం భారీ వర్షాలు, ధరణి సమస్యలు, కొత్త రెవెన్యూ చట్టం, ఎల్ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో వాతావరణ శాఖ రాబోయే ఐదు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా అధికార యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, చిన్న చిన్న సమస్య అయినా అలసత్వం ప్రదర్శించకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి సమస్య ఎదురైనా రాష్ట్రస్థాయిలో పరిష్కరించుకోవడానికి అధికార యంత్రాంగం మొత్తం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని సూచించారు. ఆయా జిల్లాలలో ధరణిలో పెండింగ్లో ఉన్న అప్లికేషన్లను త్వరగా పూర్తి చేయాలని, అర్జీ ప్రతిధరణి దరఖాస్తు దారులకు తప్పనిసరిగా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త రెవెన్యూ చట్టం సంబంధించి జిల్లాలలో పలువురు మేధావులతో అభిప్రాయ సేకరణ తీసుకొని సలహాలు, సూచనలను రెవెన్యూ కార్యదర్శికి పంపాలని, ధరణి వల్ల ఇబ్బంది ఎదుర్కుంటున్న వారిని దృష్టిలో ఉంచుకుని కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ కి సంబంధించిన ప్రక్రియలో జిల్లాలో అన్ని టీంలకు యాప్ లాగిన్ ఇచ్చాం. ఈ టిం లలో రెవెన్యూ సిబ్బంది తప్పనిసరి, ప్రక్రియలో సిబ్బంది కొరత ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ల కి సూచించారు. అందరికి న్యాయం చేయ్యడమే తమ ప్రభుత్వ లక్ష్యం, ఆలోచన అని అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ సెక్రెటరీ మాట్లాడుతూ... రాబోయే 5 రోజుల్లో భారీ వర్షసూచన సంభందించి వాతవరణం శాఖ ఎల్లో, రెడ్, ఆరెంజ్ లతో కూడిన మ్యాప్‌ను రిలీజ్ చేశారు. దాని ఆధారంగా జిల్లాలో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలని ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులకు ముందస్తు సమాచారం అందించాలి. ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటు అందిస్తు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. ధరణి సమస్యలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో సైతం వేగంగా పూర్తి చేయాలని ఎలాంటి సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి, అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, డిపిఓ దేవకిదేవి పాల్గొన్నారు

రాష్ట్ర రాజకీయాల్లో నువ్వా... నేనా.. హరీశ్ రావు

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
- డీఎక్స్ ఎన్ కంపెనీ భూ కేటాయింపుల్లో పెద్ద కుంభకోణం
- సిద్దిపేటకు మళ్ళీ మళ్ళీ వస్తా

నవ తెలంగాణ-సిద్దిపేట

రుణమాఫీ జరుగుతే రాజీనామా చేస్తా అన్న హరీశ్ రావు ఇచ్చిన మాట ప్రకారం సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, ఇద్దరం పోటీ చేద్దాం అని, తాను ఓడిపోతే రాజకీయాల్లో ఉండను..నీవు ఓడిపోతే రాజకీయాల్లో ఉండొద్దు.. రాష్ట్ర రాజకీయాల్లో మైనంపల్లి హనుమంతరావు లేదా హరీశ్ రావు ఎవ్వరో ఒక్కరే ఉండాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పొన్నాల ధాబాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిజెఆర్ చౌరస్తా, కోమటి చెరువు మీదుగా పాత బస్టాండ్ వరకు కాంగ్రెస్ నాయకులు రైతు రుణమాఫీ అభినందన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణ మాఫీ చేసి తీరుతాం..ఎవరైనా రైతులకు టెక్నికల్ సమస్య వల్ల రుణ మాఫీ కాని పక్షంలో పరిష్కరించి రుణ మాఫీ చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే హరీష్ రావు ఇచ్చి మాట ప్రకారం రాజీనామా చేయాలన్నారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సర్వ సాధారణమన్నారు. మెదక్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి అమర వీరుల కుటుంబానికి సీటు ఇద్దామని, సిద్దిపేట ఎమ్మెల్యేకు రాజీనామా చేస్తే పోటీ చేద్దామని సవాల్ చేస్తే హరీష్ రావు ముందుకు రాలేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నేతలకు రుణమాఫీ కావొద్దని ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణను ఉద్ధరించింది ఏమీ లేదని.. లక్షల కోట్లు కొల్ల కొట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు జైలుకు పోవడం ఖాయమన్నారు. రంగనాయక సాగర్ పేరిట పేద రైతుల భూములు కొనుగోలు చేసి ఫాం హౌస్ కట్టుకున్న ఘనత హరీష్ రావుది అన్నారు. రైతుల వద్ద రూ.3 లక్షలకు ఎకర చొప్పున కొనుగోలు చేసి డీఎక్స్ ఎన్ కంపెనీకి రూ.15 లక్షలకు ఎకరా చొప్పున అమ్ముకొని వేల కోట్ల కుంభకోణానికి హరీష్ రావు పాల్పడ్డాడని ఆరోపించారు. 59, 58 జీవోలలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డాడని అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి ఫొటో పెట్టాల్సిందేనన్నారు. అగ్గి పెట్టె దొరకలేదని హరీష్ రావు రాజకీయం చేస్తే



శ్రీకాంతాచారి ప్రాణత్యాగం చేశాడని, 12 వందల మంది అమర వీరుల ఉసురు కల్వకుంట్ల కుటుంబానికి, హరీష్ రావుకు తాకుతుంది అన్నారు. సిద్దిపేటకు వీరు మళ్లీమళ్లీ వస్తున్నారు కారం కొట్టండి, రాళ్లతో కొట్టండి అని అంటున్నారని మా కార్యకర్తలు, శ్రేయోభిలాషులు చెప్పారని, అలా జరిగితే హరీష్ రావు కంట్లో కారం కొడతామని అన్నారు. సిద్దిపేటకు పట్టిన శని వదిలే వరకు మళ్లీ మళ్లీ వస్తా.. మకాం వేస్తా హరీష్ రావును తోటపల్లికి పంపే వరకు వెంటాడుతా అని మైనంపల్లి స్పష్టం చేశారు. అభినందన ర్యాలీలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, డీసీసీ అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జులు పూజల హరికృష్ణ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న కాంగ్రెస్

- కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి
- ఎడ్లబండ్లతో ర్యాలీ



నవతెలంగాణ-చేర్యాల

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం ఎనముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయం వరకు ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలో జనగామ నియోజకవర్గంలో నిర్మించిన రిజర్వాయర్‌లతో నేడు పంటలు బాగా పండి రైతాంగమంత సంతోషంగా ఉన్నారన్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు అనవసరమైన ఆరోపణలు చేస్తూ రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. గత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల రాష్ట్రంగా చేస్తే అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీపై అనవసరమైన విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు అనవసరమైన ఆరోపణలు మానుకొని అభివృద్ధిలో కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు, చేర్యాల పిఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ మెరుగు కృష్ణ, ఎలుగల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ చేర్యాల పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంచాల చిరంజీవులు, దాసరి శ్రీకాంత్, మండల అధ్యక్షుడు కొమ్ము రవి, నాయకులు నల్లనాగుల వెంకటా చారి,పుర్మ ఆగం రెడ్డి, ముస్త్యాల యాదగిరి, ఆడెపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో గాయపడ్డ బాధితులను పరామర్శించిన కొమ్మూరి రైతు రుణ మాఫీ చేసిన సందర్భంగా ఎడ్లబండ్ల ర్యాలీ తీస్తుండగా ప్రమాదవశాత్తు గాయపడి ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన కంది సోమయ్య, ఉమ్మడి మండలంలోని కొండాపూర్ హన్మ తండాకు చెందిన నగావత్ పిటి ని కొమ్మూరి ప్రతాప్ పరామర్శించారు.

రైల్వే బ్రిడ్జి కోసం భూసేకరణపై గ్రామసభ

- తాము ఒప్పుకునేది లేదని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని బాధితులు ఆవేదన
- మిట్టపల్లిలో గ్రామసభ

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి పరిసర ప్రాంతంలో రైల్వే బ్రిడ్జి కోసం మంగళవారం గ్రామపంచాయతీ వద్ద భూసేకరణ కోసం గ్రామ సభను నిర్వహించారు. భూసేకరణ విషయమై గతంలోనే ఒక లిస్టును తయారుచేసి బాధితులకు ఇచ్చినట్లు దానిపై ఏమైనా సవరణలు ఉంటే చేసుకోవాలని గ్రామసభకు హాజరైన అధికారులు గ్రామస్తులకు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ సవరణల విషయం పక్కన పెడితే అసలు భూసేకరణకి తాము ఒప్పుకోమని నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా బ్రిడ్జిని నిర్మిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చే సమయంలో 60 రోజులలో అభ్యంతరాలు ఉంటే తెలుపాలని చెప్పాలని కానీ తాము అభ్యంతరాలు చెప్పినప్పటికీ ఏ అధికారి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరం మేరకే బ్రిడ్జిని నిర్మించాలని గతంలో ఎన్నో ఉద్యమాలు ఆందోళన చేసినప్పటికీ తమ గోడు ఎవరు పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా ఇష్టానుసారంగా వ్యవహరించకుండా అందరికీ ఇబ్బంది తనకుండా బ్రిడ్జి నిర్మించాలని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం ఆపడానికి ఎటువంటి అధికారం లేదని పనులు కొనసాగుతాయని భూసేకరణ విషయంలో ఎక్కువ తక్కువ సవరణ విషయంలో అభ్యంతరాలు మాత్రమే తెలుపాలని సూచించి అధికారులు వెళ్లిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు.



టీజీయూఈఈయూ ఆధ్వర్యంలో లంచ్ అవర్ నిరసన





నవతెలంగాణ-సిద్దిపేట : రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో సిద్దిపేట సర్కిల్ ఆఫీస్ ముందు మంగళవారం లంచ్ అవర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీజీయూఈఈయూ సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటం మధు తెలంగాణా విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల ప్రమోషన్, కన్వర్షన్ సాధన కోసం నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అనంతరం సర్కిల్ ఆఫీసులో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుంటిపల్లి సధాకర్, జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్, డివిజన్ అధ్యక్షులు భాస్కర్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకరాజు, డివిజన్ కోశాధికారి చెట్కూరి సుధాకర్, గజ్వేల్ డివిజన్ సహాయ కార్యదర్శి సిరినేని భూపతి రాజు, సిద్దిపేట జిల్లా ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు అత్యధిక ఆదాయం

- ఆర్టీసీ డిపో మేనేజర్ పవన్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టిసి డిపోకు చరిత్ర సృష్టించేలా రాఖీ పౌర్ణమి సందర్భంగా అత్యధిక ఆదాయం వచ్చిందని డిపో మేనేజర్ పవన్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక డిపోలో డ్రైవర్ కండక్టర్లను అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు రాఖీ పండుగ పురస్కరించుకొని 31,226 వేలా కిలోమీటర్లు బస్సులు నడిపించామన్నారు. ఒక్క రోజే రూ. 25.92 లక్షల ఆదాయము వచ్చిందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో చరిత్రలోనే అత్యధిక ఆదాయం రావడం జరిగిందని పేర్కొన్నారు. రోజువారు కంటే సుమారు 6 వేల కిలోమీటర్లు అధికముగా అన్ని రూట్లో బస్సులు నడిపామని గుర్తుకు చేశారు. ముఖ్యంగా జెబిఎస్ రూటులో ఎక్కువ బస్సులు నడిపి రోజువారి లెక్క ప్రకారం 34-36 వేలా ప్రయాణికులు ప్రయాణించారన్నారు. సుమారు 62 వేల మంది ప్రయాణికులు ప్రయాణించడం జరిగిందని తెలిపారు. ఇందులో మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 14.26 లక్షలు, నగదు రూపములో రూ. 8.02 లక్షల ఆదాయం రావడం జరిగిందన్నారు.ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదములు, అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది,డ్రైవర్, కండక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో ఆవు మృత్యువాత

నవతెలంగాణ-కోహెడ

పిడుగుపాటుతో పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని బస్వాపూర్ పరిధిలోని మూతన్నపేటలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కేడిక కిష్టా రెడ్డి పాడి ఆవును పొలం వద్ద మేపుతున్న సమయంలో పిడుగు పాటుకు ఆవు మృతి చెందింది. రైతు మాట్లాడుతూ సుమారు రూ.70 వేలతో ఆవును కొనుగోలు చేసి జీవనం సాగిస్తున్నట్లు తెలిపాడు. పిడుగుపాటుకు ఆవు మృతి చెందడంతో ఇకపై జీవనం ఎలా సాగించాలంటూ బోరున విలపించాడు. ప్రభుత్వం రైతు ను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజశేఖర్

నవతెలంగాణ-సిద్దిపేట

36వ వార్డ్ నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి పాలైన బీఆర్ఎస్ నాయకులు రాజశేఖర్ (దూత) తన అనుచరులతో మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ , టౌన్ ప్రెసిడెంట్ అత్తు, కౌన్సిలర్ సాకి ఆనంద్, రియాజుద్దీన్, బుచ్చిరెడ్డి, ఎల్లం యాదవ్, మహేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తొగుట

సీఎంఆర్ చెక్కులతో లబ్దిదారులకు ఎంతో మేలు చేకూరుతుందని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరి కృష్ణా రెడ్డి అన్నారు. మంగళవారం మండలం లోని గోవర్ధనగిరి గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చొరవతో మంజూరైనా సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. మాజీ సర్పంచ్ తోయేటి ఎల్లయ్య రూ. 60 వేలు, తోయే టి రక్షిత రూ. 11 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నంట. పరమేశ్వర్ రెడ్డి, ఏఎంసి మాజీ డైరెక్టర్ దుబ్బాక కనకయ్య గ్రామ బూత్ అధ్యక్షులు గడ్డం రాఘ వులు, యువకులు మండల కుమార్, మల్యాల స్వామి, ఉప్పరి నరేంద్ర, చింత బైరా రెడ్డి, ఉప్పరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి బందును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి

ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్సీ ఎస్టీ ఉపకులాలు బుధవారం నిర్వహించే బందుకు జయప్రదం చేయాలని ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ లు మద్దేల నర్సింలు రక్కము శ్రీరాములులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలో ఈనెల 21 భారత్ బంద్ పిలుపునివ్వడం జరుగుతుంది. వాణిజ్య, వ్యాపార సంస్థ, యజమానులు, ఈ బందులో పాల్గొని సహకరించగలరని ప్రతి ఒక్క వ్యాపారులుకు ఎస్సీ ఎస్టీ ఉప కులాలు వర్గీకరణ వ్యతిరేక పోరాట పక్షాన వర్గీకరణ వద్దు, కలిసి ఉంటేనే ముద్దు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కలలుగన్న ఆశయాలను అప్పుడే మనము ముందుకు తీసుకుపోగలుగుతామని అన్నారు. కేంద్రంలోని ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 21న భారత్ బంద్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. భారత రాజ్యాంగం ఎస్సీ ఎస్టీలకు కల్పించిన హక్కులను కాలరాయనికి కొంతమంది వ్యక్తులు తమ రాజకీయ స్వాలభ్యం కోసం ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పేరుతో కోర్టులల్ల కేసులు వేసి ఈయాల రాష్ట్రాలకు వర్గీకరణలో హక్కులు కల్పించుటకై కోర్టు తీర్పులను తీసుకొస్తున్న రాజకీయ నాయకులకు తగిన గుణపాఠం చెప్పడానికి ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పోరాట సమితి గల్లి నుంచి ఢిల్లీ దాకా ఈనెల ఆగస్టు 21న భారత్ బందుకు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో పులిదేవయ్య, రాజు,తదితరులు పాల్గొన్నారు.

ఏడీఏ మహేశ్ ఆకస్మిక సందర్శన.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని మంగళవారం ఏడీఏ మహేశ్ ఆకస్మికంగా సందర్శించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు.ఏఈఓలు మౌనిక,శ్వేత,రచన, విజయ్,సాయి శంకర్, రైతులు పాల్గొన్నారు.

జర్నలిస్టునుపరమర్శించిన ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఓ పత్రిక దుబ్బాక ఆర్సి ఇంచార్జ్ ఆస్క రాజు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్‌లు సిద్దిపేట ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న రాజును పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఆస్క రాజు ఎదురుగా అతివేగంగా అజాగ్రత్తగా వచ్చిన కారు బలంగా ఢీకొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో రాజుకు కుడి కాలుకు తీవ్ర గాయాలు కాగా రెండు చోట్ల కాలు విరిగింది. వైద్యులు సోమవారం రాజుకు శస్త్ర చికిత్స నిర్వహించారు. ప్రస్తుతం రాజు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యుల సలహా మేరకు పూర్తిగా కోలుకునేంతవరకు చికిత్స తీసుకోవాలని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..